నేటి నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

నెల్లూరు (సాంస్కృతికం, ఆంధ్రజ్యోతి) : జిల్లాలో గురువారం నుంచి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్‌రాజా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా గురువారం నెల్లూరులోని రేబాల పట్టాభిరామిరెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వారోత్సవాలు ప్రారంభిస్తామని తెలిపారు. 20వతేదీ డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనం, గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ, బహుమతి ప్రదానోత్సవం నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా జరిగే వారోత్సవాలలో ప్రజాప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు.





నిశి రాతిరిలో తెల్లని మబ్బులు

బుధవారం నిశిరాతిరిలో తెల్లని మబ్బులు నెల్లూరు నగరాన్ని కమ్మేశాయి. నల్లని ఆకాశంలో మల్లె పవ్వులాగా కదులుతున్న మేఘాలు.. భూమ్మీద విద్యుద్దీప వెలుగులు నగరవాసులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దీనికితోడు మబ్బులను చీల్చుకుంటూ తొంగి చూస్తున్న చందమామ చుట్టూ వలయ ఆకారం చూడముచ్చటేసింది. ఆ తర్వాత కాసేపటికే వర్షం కురవడంతో మబ్బులు కనుమరుగయ్యాయి. జాబిల్లి మబ్బుల మాటున దాక్కున్నాడు.

మచ్చలేని మాణిక్యాలు.. ముచ్చటైన అరవిందాలు



'పిల్లలు పూలతోటలో మొగ్గలు లాంటివారు. వారిని జాగ్రత్తగా చూసుకోవాలి. పిల్లలే మనకు అమూల్య సంపద' అన్నారు చాచా నెహ్రూ. 'వికసించే పుష్పాలను ఎదగనివ్వండి.' అని ప్రముఖ తత్వవేత్త సిసిరో ఉద్బోధించారు. అవును.. బాలల అభిరుచిని పసిగట్టి ప్రోత్సహిస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు. జిల్లాలో చిన్ననాటి నుంచే ఎంతోమంది బాలలు వివిధ రంగాల్లో ప్రతిభ చూపుతూ తమ సత్తా ఏమిటో చూపుతున్నారు. క్రీడలు, నృత్యం, సంగీతం ఇలా అనేక రంగాల్లో రాణిస్తూ అవార్డులు, ప్రశంసలు అందుకుంటున్నారు. అలాంటి పిల్లలపై గురువారం బాలల దినోత్సవం సందర్భంగా ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనాలు..

6



వైభవంగా క్షీరాబ్ధి ద్వాదశి

● స్వర్ణ గరుడుడిపై రంగనాథుడు

క్షీరాబ్ధి ద్వాదశి పర్వదినం సందర్భంగా నెల్లూరులోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో బుధవారం తులసీ కల్యాణాలు వైభవంగా జరిగాయి. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథుడికి తిరుమంజనం, సాయంత్రం బంగారు గరుడసేవ, పేట ఉత్సవం నిర్వహించారు. ఆ తర్వాత ఉత్తరాది మఠం వద్ద రంగనాథ, తులసీ కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఉభయకర్తలుగా వేముగుంట రామచేంద్ర కుటుంబం వ్యవహరించింది. దేవదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ కోవూరు జనార్దన్‌రెడ్డి, ఆలయ ఈవో ఆళ్ల శ్రీనివాసరెడ్డి, దేవస్థాన చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు పర్యవేక్షించారు.

- నెల్లూరు (సాంస్కృతికం, ఆంధ్రజ్యోతి)

చెరువు కాదు.. స్కూలే!

వెంకటాచలం మండలం అనికేపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణం వర్షపునీటితో నిండిపోయింది. వర్షం కురిసిన ప్రతిసారి తమ బడి చెరువును తలపిస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాడు - నేడు పనుల్లో భాగంగా పాఠశాలల్లో మరమ్మతు పనులు జరిగాయి. కానీ చిన్నపాటి వర్షం కురిస్తే చాలు ఇబ్బందులు తప్పడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు.

- వెంకటాచలం (ఆంధ్రజ్యోతి)



దంచికొట్టిన వాన

● జిల్లాలో సగటు వర్షపాతం 54.3 మిమీ ● నేడూ, రేపు వర్షాలే..

నెల్లూరు (హరనాథపురం), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో బుధవారం ఉదయం జిల్లాలో వర్షం దంచి కొట్టింది. లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా, రహదారులన్నీ దాదాదాపు చెరువులను తలపించాయి. నెల్లూరు నగరంతో పాటు కావలి, బోగోలు, పొదలకూరు, వెంకటాచలం, ఏఎస్‌పేట, ఉదయగిరి, అల్లూరు, మనుబోలు తదితర మండలాల్లో భారీ వర్షం పడింది. నగరంలోని ఎన్టీఆర్ నగర్‌లో ఉదయం కురిసిన వర్షానికి సైడ్ కాలువల్లో నీరు ఇళ్లలోకి వచ్చి చేరింది. ఆదిత్యనగర్ ప్రాంతంలో రోడ్ల మీద నీరు నిలిచింది. జనార్దన్‌రెడ్డి కాలనీలో మోకాలిలోతు నీరు నిలిచింది. రైల్వే అండర్ బ్రిడ్జీలలో చేరిన నీటిని కార్పొరేషన్ అధికారులు తోడేశారు. పలు ప్రాంతాలలో సైడ్ కాలువల్లో చెత్త పేరుకుని ఉండటంతో మురుగు ముందుకు కదలలేదు. దీనికి తోడు వర్షపు నీరు తోడు కావటంతో మురుగంతా రోడ్డులమీదుకు, ఇళ్లముందు చేరిపోయాయి. చివరకు బుధవారం మధ్యాహ్నం పొడివాతావరణం నెలకొంది. అయితే, రాత్రి నగరంలో మళ్లీ వర్షం కురిసింది. బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీన పడినా గురు, శుక్రవారాల్లోనూ వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.



కావలి : చెరువులా ఉన్న తుమ్మలపెంట రోడ్డులోని లేఅవుట్లు

● సగటు వర్షపాతం 54.3 మి.మీ

జిల్లాలో బుధవారం సగటు వర్షపాతం 54.3 మి.మీగా నమోదైంది. అత్యధికంగా బోగోలులో 142 మి.మీ, అత్యల్పంగా వరికుంటపాడులో 8.2 మి.మీ వర్షపాతం నమోదయ్యింది. పొదలకూరు 122.2, అల్లూరు 114.2, మనుబోలు 111.4, దగదర్తి 106.2, వెంకటాచలం 84.2, బుచ్చి 84.2, టీపీ గూడూరు 79.4, ముత్తుకూరు 72.4, కావలి, కలువాయి 66.2, గుడ్లూరు 66, జలదంకి 64.6, నెల్లూరు అర్బన్ 63.2, ఉలవపాడు 60.6, నెల్లూరు రూరల్ 59.6, కొడవలూరు 58.6, రాపూరు 56.6, కోవూరు 53.6, కొండాపురం 52, సైదాపురం 51.2, విడవలూరు 48, ఇందుకూరుపేట 45.8, లింగసముద్రం 43.6, కందుకూరు 41.2, వింజమూరు 39.2, ఏఎస్‌పేట 37.5, వలేటివారి పాళెం 32.6, కలువాయి 25.4, చేజర్ల 23.8, ఆత్మకూరు 21.4, సీతారామ పురం 13, కలిగిరి 12.8, ఉదయగిరి 12.8, దుత్తలూరు 11.2, అనంతసాగరం 10.4, మర్రిపాడు 8.4 మి.మీ వర్షం కురిసింది.

● మునిగిన కావలి

కావలి (ఆంధ్రజ్యోతి) : ఉదయం నుంచి కురిసిన భారీ వర్షానికి కావలి పట్టణం జలమయం అయ్యింది. ఉదయానికి 6 సెం.మీ, మధ్యాహ్నానికి మరో 6 సెం.మీ వర్షపాతం నమోదయ్యింది. భారీ వర్షం కురవడంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలన్నీ నీటిలో చిక్కుకున్నాయి. ట్రంకు రోడ్డు సైతం వాగును తలపిస్తూ నీరు పారడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. ముసునూరు ఇందిరమ్మ కాలనీలో ఇంజనీరింగ్ విద్యార్థులు సెమ్ పరీక్షకు ట్రాక్టర్‌లో వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. తుమ్మలపెంట రోడ్డుకు ఇరువైపులా వరవ కాలువలు ఆక్రమణకు గురికావటంతో నీటిపారుదల కష్టంగా మారింది. ఇక బాలక్రిష్ణారెడ్డి నగర్, ముసునూరు ఇందిరమ్మ కాలనీ ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి.



నెల్లూరు : సండేమార్కెట్‌లో నిలబడిన నీరు

ఎలా తప్పించుకుందాం!

'హౌసింగ్'లో విజిలెన్స్ గుబులు

ఇప్పటికే ప్రాథమిక విచారణ పూర్తి..

రూ.120 కోట్ల అవినీతి జరిగిందని నివేదిక

300 మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు నోటీసులు

తప్పించుకునేందుకు అధికారుల విశ్వప్రయత్నం

పేదల ఇళ్ల మాటున జరిగిన భారీ అవినీతి ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తోంది. గత ప్రభుత్వంలో అడ్డూ అదుపు లేకుండా గృహ నిర్మాణ శాఖలో అక్రమాలు జరిగినా పట్టించుకున్న నాథుడు లేడు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ అక్రమాల పుట్ట బద్ధలవుతోంది. పేదల ఇళ్ల నిర్మాణాలలో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం విజిలెన్సు విచారణకు ఆదేశించగా, ప్రాథమిక విచారణలోనే అనేక అవకతవకలు వెలుగుచూశాయి. నాడు ఈ అక్రమాల వెనుక కీలకంగా వ్యవహరించిన పలువురు హౌసింగ్ అధికారుల మెడకు ఉచ్చు బిగుసుకుంటోంది. పూర్తిస్థాయిలో విజిలెన్సు విచారణ జరిగితే ఏఈల దగ్గర నుంచి పీడీల వరకు అనేక మంది వ్యవహారాలు బట్టబయలయ్యే అవకాశం ఉంది. ఈ పరిస్థితిని గమనించిన పలువురు అధికారులు ఎలాగైనా విజిలెన్సు విచారణ నుంచి తప్పించుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. సచివాలయాల్లో పనిచేసే ఇంజనీరింగ్ అసిస్టెంట్లే బాధ్యులని చూపించే కుట్రలు జరుగుతున్నాయి. ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ముందుపెట్టి, హౌసింగ్ అధికారులు తప్పించుకునేందుకు రకరకాల ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆ శాఖలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

నెల్లూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) :పేదల ఇళ్ల నిర్మాణాలలో జరిగిన అవకతవకలపై వచ్చిన ఫిర్యాదులపై విజిలెన్సు అధికారులు విచారణ మొదలుపెట్టారు. ప్రాథమికంగా ఇప్పటివరకు కట్టిన ఇళ్లు, చేసిన పేమెంట్ వివరాలను సరిపోల్చారు. ఆ క్రమంలోనే దాదాపు రూ.120 కోట్ల మేర అవకతవకలు జరిగినట్టు నిగ్గుతేల్చి, సుమారు 300 మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లను బాధ్యులను చేస్తూ నోటీసులను

- మిగతా 6లో..



2 గంటలు.. 54 ప్రశ్నలు

● వైసీపీ నేత కాకాణిని విచారించిన పోలీసులు

మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పోలీస్ కేసులు వీడటం లేదు. సీఎం చంద్రబాబు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఈయన కుమారుడు రాజగోపాల్‌రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు వచ్చాయి. దీనిపై టీడీపీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసు లకు సంబంధించి ఇటీవల వెంకటాచలంలో పోలీసుల ఎదుట విచారణకు హాజరైన కాకాణి బుధవారం ముత్తుకూరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. సీఐ రవినాయక్ రెండు గంటలపాటు 54 ప్రశ్నలు సంధించి, సమాధానాలు రాబట్టారు.

6

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032. నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,బౌరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం వేయు తేది: 23.11.2024 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇం.నం.27-2-7, జి.ఎన్.టి రోడ్, పద్మావతి ప్లాజా, 3వ అంతస్తు, ఎ కె నగర్ నెల్లూరు-524004

లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు	లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు
BCHRPPJ2405090001	YAMALA MADHUSUDHAN RAO	BCHRPPJ2405230001	THOTAPALLI SAILAJA
BCHRPPJ2405210001	THATIPARTHY BALAJI	BCHRPPJ2405310002	BANDI SURESH
BCHRPPJ2405310001	BANDI SURESH	BCHRPPJ2405180001	ADIPUDI DORASANAMMA
BCHRPPJ2405140002	THOTAPALLI SAILAJA	BCHRPPJ2405240001	THOTAPALLI SAILAJA
		NELL4PJ2405040001	KATARI MYTHRI

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ P BABU ను సంప్రదించవచ్చు. సమయా భావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిసాయి.

తేది: 12.11.2024 సం/- అధీకృత అధికారి
స్థలం : నెల్లూరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వేలం వేయు తేది: 22.11.2024 వేలం వేయు చిరునామా: SHRIRAM FINANCE LIMITED, D NO 8 114 NEAR ONGOLE BUS STAND KAVALI NELLORE DIST 524201

లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు	లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు
KVAL1PJ2405080005	JADA MRUTHYUN JAYARAO	KVAL1PJ2405100001	YAMALA SUDHAKAR

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ P BABU ను సంప్రదించవచ్చు. సమయా భావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిసాయి.

తేది: 12.11.2024 సం/- అధీకృత అధికారి
స్థలం : నెల్లూరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వేలం వేయు తేది: 22.11.2024 వేలం వేయు చిరునామా: SHRIRAM FINANCE LIMITED, D NO 3-3-6-3,1ST FLOOR,UPSTAIRS CANARA BANK,BYPASSROAD,ATMAKUR NELLORE DIST - 524322

లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు	లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు
ATMK2PJ2405220001	SHAIK KHADAR BASHA	ATMK2PJ2405230001	ERLA VINOD

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ P BABU ను సంప్రదించవచ్చు. సమయా భావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిసాయి.

తేది: 12.11.2024 సం/- అధీకృత అధికారి
స్థలం : నెల్లూరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

NELLORE MUNICIPAL CORPORATION
Website:nelloremc.com | Email:commissioner_nellore@yahoo.co.in
ULB Code: 802991

Notice to Nellore Mpl.Corporation Citizens

స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రోగ్రాములో భాగముగ స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో నెల్లూరు నగర పాలక సంస్థ పాల్గొనుట జరుగుతున్నదని నెల్లూరు ప్రజలకు తెలియచేయటమైనది.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల నిబంధనలననుసరించి, నెల్లూరు నగరమును బహిరంగ మలవిసర్జన రహిత నగము (ODF++) మరియు చెత్త రహిత నగరము 3 స్టార్ రేటింగ్ (GFC-3 Star) తరగతుల యందు సర్టిఫికేషన్ కొరకు దరఖాస్తు చేయుట జరుగుచున్నది.
ఈ విషయము పై నెల్లూరు నగర ప్రజల నుండి సలహాలు, సూచనలు, అభ్యంతరములు ఆహ్వానించుట జరుగుచున్నది. సదరు సూచనలు మరియు అభ్యంతరములు, నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయమునకు తేది:05-12-2024 లోపల వ్యక్తిగతంగా హాజరయి వ్రాతపూర్వకముగా లేక commissioner_nellore@Yahoo.co.in మెయిల్ ద్వారా తెలియచేయవలసినదిగా విజ్ఞప్తి.

Declaration for Service Level benchmark in Nellore Municipal Corporation

SL. No.	Proposed Indicator	Bench Mark	Present status 2024	Target Year 2025
	Water Supply			
1	Coverage of Water supply Connections	100%	100%	100%
2	Per capita Supply of Water	135 LPCD	120 LPCD	135 LPCD
3	Extent of metering of water connections	100%	10%	20%
4	Extent of non-revenue water (NRW)	20%	20%	10%
5	Continuity of water supply	24 Hrs	2 Hrs	2 Hrs
6	Quality of water supplied	100%	100%	100%
7	Efficiency in redressal of customer complaints	90%	80%	90%
8	Cost recovery in water supply services	100%	60%	65%
9	Efficiency in collection of water supply related charges	90%	75%	80%
	Sewage and Sanitation			
10	Coverage of toilets	100%	100%	100%
11	Coverage of sewage network services	100%	100%	100%
12	Collection efficiency of the sewage network	100%	100%	100%
13	Adequacy of sewage treatment capacity	100%	100%	100%
14	Quality of sewage treatment	100%	100%	100%
15	Extent of reuse and recycling of sewage	50%	30%	40%
16	Efficiency in redressal of customer complaints	100%	100%	100%
17	Extent of cost recovery in sewage management	100%	80%	90%
18	Efficiency in collection of sewage Charges	90%	90%	90%
	Solid waste Management			
19	Household level coverage of solid waste management services	100%	100%	100%
20	Efficiency of collection of municipal solid waste	100%	100%	100%
21	Extent of segregation of municipal solid waste	100%	75%	85%
22	Extent of municipal solid waste recovered	80%	70%	70%
23	Extent of scientific disposal of municipal solid waste	100%	60%	70%
24	Efficiency in redressal of customer complaints	80%	100%	100%
25	Extent of cost recovery in SWM services	60%	40%	50%
26	Efficiency in collection of SWM charges	90%	80%	90%
	Storm Water Drainage			
27	Coverage of storm water drainage network	100%	80%	90%
28	Incidence of water logging/flooding	0	0	0

శ్రీ సూర్య తేజ
కమీషనరు, నెల్లూరు నగర పాలక సంస్థ

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం యాక్సిస్ బ్యాంక్ యొక్క దిగువ తెలిపిన శాఖ వద్ద నిర్వహించుటకు ప్రతిపాదించబడినదని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాల (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలను/ హామీదారులను / కోరుతూ రుణగ్రహీతలకు/ హామీదారులకు డిమాండ్ నోటీసులు జారీ చేయబడినవి. అయితే రుణగ్రహీతలు/ హామీదారులు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టును ఇన్‌వోక్ చేయడానికి బ్యాంక్‌కు తప్పనిసరి అయ్యింది మరియు షెడ్యూల్ ఆస్తిలో మరింతగా వివరించబడిన తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలు ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నవో అవే మరియు ఎటువంటి అవలంబన లేని ప్రాతిపదికన **25 నవంబర్-2024న (తేది) మ.12.30గం. నుండి మ.3.30 గం.** వరకు (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు

క్ర.సం.	శాఖ పేరు	రుణ ఖాతా నం	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీసు తేది	స్థూల బరువు	నికర బరువు
1	ముత్తుకూరు [AP]	xxxxxxxxxxxx9957	పొన్నటి జ్యోత్స్న	40360	04-ఆగస్టు-24	8.1	7.7
2	ముత్తుకూరు [AP]	xxxxxxxxxxxx4780	SK కరీంముల్ల	70346.15	25-అక్టోబర్-24	16.4	16.2
3	కనక మహల్ CE NEL AP	xxxxxxxxxxxx5150	బండారు మాధవ	125908	25-అక్టోబర్-24	25.6	24
4	ముత్తుకూరు [AP]	xxxxxxxxxxxx1619	ETI శివ ప్రసాద్	93288.26	25-అక్టోబర్-24	18.7	18.5
5	కోట AP	xxxxxxxxxxxx1013	అకుల సాయిప్రసాద్	117344	25-అక్టోబర్-24	26.2	25
6	నాయుడుపేట C3259 AP	xxxxxxxxxxxx2194	యామల బాలాజీ	120227	22-జూన్-24	29.11	26.31
7	నాయుడుపేట C3259 AP	xxxxxxxxxxxx1329	యామల బాలాజీ	156700	24-సెప్టెంబర్-24	40.1	39.5
8	కావలి,NEL AP	xxxxxxxxxxxx4904	కొండూరు శ్యామ్	86836	26-ఆగస్టు-24	19.9	19.6
9	నెల్లూరు[AP]	xxxxxxxxxxxx9350	మల్లెల మహాసింహ	170252	01-అక్టోబర్-24	36.8	34.6
10	ముత్తుకూరు [AP]	xxxxxxxxxxxx6883	తుమ్మలపూడి చిన	152293	24-సెప్టెంబర్-24	36.8	35.8
11	విల్లర్స్ పార్క్ NEL AP	xxxxxxxxxxxx6147	ఉపవిర్తి శ్రీనివాసులు	128750	01-అక్టోబర్-24	27.2	26.2
12	ముత్తుకూరు [AP]	xxxxxxxxxxxx0213	అందాలమాల అశ్విని	60347	25-అక్టోబర్-24	15.77	15

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్పు చేయు/ఖాతాను తొలగించు హక్కు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ కలిగియున్నది. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ విక్రయదారు వెబ్‌సైట్) **మ.12.30 గం. నుండి మ.3.30 గం.** (సమయం) వరకు నిర్వహించబడుతుంది. సవివరమైన నియమనిబంధనల కొరకు ఇవి ఇవ్వబడిన వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ విక్రయదారు వెబ్‌సైట్)కు లాగాన్ చేయగలరు.

ప్రదేశం :నెల్లూరు అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్



మఱ్రి ఆకుపై చాచా నెహ్రూ

పొదలకూరు మండలం మహమ్మదాపురం గ్రామానికి చెందిన పచ్చ పెంచలయ్య తన సృజనను మరోసారి వెలికితీశారు. భారత మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ (చాచా నెహ్రూ) జయంతి సందర్భంగా ఆయన చిత్రాన్ని మఱ్రిఆకుపై అద్భుతంగా చిత్రించారు. బావిభారత పౌరులైన చిన్నారులు ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు.

- పొదలకూరు (ఆంధ్రజ్యోతి)



ఇలాగైతే ప్రమాదాలు జరగవా!?

డ్రైవర్‌తోపాటు ఐదుగురు ప్రయాణించాల్సిన ఆటో అది. కానీ ఇదిలో ఇలా 20 మంది విద్యార్థులను ఎక్కించేకుని రయ్..మని దూసుకెళ్లిపోయాడు ఓ ఆటోవాలా. కావలిలోని వైకుంఠపురంలో ఆ దృశ్యాన్ని చూసిన స్థానికులు పిల్లల కు ఏమైనా జరిగితే ఎవరు జవాబుదారీ అంటూ ఆగ్ర హం వ్యక్తం చేశారు. పట్టణంలో దాదాపు ఇలా కిక్కిరిసిన ఆటోలే కనిపిస్తున్నాయని పోలీసులు, రవాణా శాఖ అధికారులు ఏం చేస్తున్నారని దుమ్మెత్తి పోస్తున్నారు.

- కావలి రూరల్ (ఆంధ్రజ్యోతి)

వేదగిరి క్షేత్రంలో 'పవిత్ర' సమర్పణ

వేదగిరి క్షేత్రంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో బుధవారం పవిత్ర సమర్పణ కార్యక్రమం జరిగింది. ముందుగా తిరుమంజనం, విశేష పూజలు, హోమాలు జరిగాయి. అనంతరం పవిత్రాలను ఆలయ అర్చక బృందం వేద మంత్రోచ్ఛారణ, మంగళవాద్యాలతో లక్ష్మీనరసింహుడి సన్నిధికి తరలించారు. ఈ ఉత్సవాలు వైఖానస ఆగమ విద్వాన్ డాక్టర్ పీ సత్యనారాయణచార్యులు, ఆలయ ప్రధాన అర్చకుడు భాస్కరాచార్యులు నేతృత్వంలో జరుగుతుండగా ఈవో గోపీ పర్యవేక్షించారు.

- నెల్లూరు రూరల్, (ఆంధ్రజ్యోతి)



మచ్చలేని మాణిక్యాలు.. ముచ్చటైన అరవిందాలు

నేడు బాలల దినోత్సవం

క్రీడారంగంలో మెరికలు.. నృత్యంలో మయూరీలు ● అబ్బురపరిచే ప్రదర్శనలతో ఎన్నెన్నో పతకాలు



పుట్టింది పేద, మధ్యతరగతి కుటుంబాల్లో అయినా చిన్నతనం నుంచే లక్ష్యం, ఉన్నతాశయాలతో ఎంతో మంది బాల, బాలికలు ఉన్నతంగా రాణిస్తున్నారు. సమాజంలో మార్పులకు అనుగుణంగా తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహిస్తుండటంతో తమకున్న ప్రతిభా పాటవాలతో నచ్చిన రంగాల్లో సత్తా చాటుతున్నారు. ఈ బాలలను ఆదర్శంగా తీసుకుని మిగిలిన వారికి కూడా అమ్మానాన్నలే గురువులు, స్నేహితులుగా మారి రేపటి భారతానికి బంగారుబాటలు వేయించాలి. చాచా నెహ్రూ కలలు కన్న అందమైన, ఆనందకరమైన జీవితాన్ని వారికి అందించాలి. ఈ బాలల దినోత్సవం ఇందుకు శ్రీకారం కావాలి. మన చిన్నారుల జీవితాల్లో సరికొత్త ఉషోదయం రావాలి.

- నెల్లూరు (విద్య, ఆంధ్రజ్యోతి)

బ్యాడ్మింటన్‌లో అనీష్ సత్తా



అనీష్‌డానీ

నెల్లూరుకు చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడు అనీష్‌డానీ అంతర్జాతీయ బ్యాడ్మింటన్‌లో సత్తా చాటుతున్నాడు. పోలీస్‌శాఖలో పనిచేస్తున్న తండ్రి రమేష్, తల్లి సుజీవని రాణి తమ కుమారుడు అనీష్‌డానీలోని క్రీడా ప్రతిభను గుర్తించి ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని ఇండోర్‌లో 2017లో బ్యాడ్మింటన్‌లో శిక్షణకు చేర్పించారు. అప్పటి నుంచి క్రమశిక్షణతో శిక్షణ పొందిన అనీష్ 2018లో తొలిసారిగా జిల్లాస్థాయిలో అండర్-13 విభాగంలో ప్రథమ, డబుల్స్‌లో 2వ స్థానం సాధించాడు. అదే ఏడాది అండర్-15 విభాగం సింగిల్స్‌లో ప్రథమం, డబుల్స్‌లో ద్వితీయస్థానంతో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసింది. అదే ఏడాది ఒంగోలులో జరిగిన రాష్ట్ర పోటీల్లో అండర్-13 సింగిల్స్‌లో ప్రథమం, శ్రీకాకుళంలో జరిగిన అండర్-17లో ద్వితీయస్థానం సాధించాడు. 2019లో జాతీయస్థాయి పోటీలకు ఎంపికై 2022లో పంచ్‌కుల్లాలో జరిగిన అండర్-15 సింగిల్స్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు, అండర్-17 సింగిల్స్‌లో ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. అనంతరం గోపీచంద్ అకాడమీలో జరిగిన జాతీయ పోటీల్లో అండర్-15 సింగిల్స్‌లో తృతీయస్థానం, జ్వాలా గుప్తా అకాడమీలో జరిగిన అండర్-15 సింగిల్స్‌లో విజేతగా నిలిచి అంతర్జాతీయ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. 2022లో థాయ్‌లాండ్‌లో జరిగిన ఏషియా అండర్-15 జూనియర్ ఛాంపియన్ షిప్‌లో భారత్ నుంచి ప్రాతినిధ్యం వహించి సిల్వర్‌మెడల్ సాధించారు. నాటినుంచి నేటివరకు అన్ని పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధిస్తున్నానని, ఒలంపిక్‌లో పతకం సాధించడే తన లక్ష్యమని అనీష్ తెలిపాడు.

జంప్‌రోప్‌లో 'స్వర్ణ' సుష్మి



నిరుపేద కుటుంబానికి చెందిన కలిగిరి మండలం పడమటిగుడ్డదోనె గ్రామానికి చెందిన చిట్టేటి సుష్మి అకుంఠిత దీక్ష, పట్టుదలతో అంతర్జాతీయస్థాయి క్రీడాకారిణిగా ఎదిగింది. తల్లిదండ్రులు సుమలత, శ్రీనివాసులు కుమార్తెను చదివించాలన్న పట్టుదలతో కలిగిరి కేజీబీవీలో చేర్పించారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు కె.స్పందన సుష్మిలోని ప్రతిభను గుర్తించి జంప్ రోప్ క్రీడలో ప్రత్యేక తర్ఫీదు అందించారు. జిల్లాస్థాయి పోటీల్లో రాణిస్తూ తొలిసారిగా 2018-19లో గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని బంగారుపతకం సాధించింది. దీంతో సుష్మిని జాతీయ పోటీలకు ఎంపిక చేయడంతో 2019-20లో ఆగ్రాలో జరిగిన పోటీల్లో వెండిపతకం కైవసం చేసుకుంది. 2020-21లో నంద్యాలలో జరిగిన రాష్ట్రపోటీల్లో బంగారు పతకం, అదే ఏడాది మహారాష్ట్రలో జరిగిన జాతీయ పోటీల్లో రెండు బంగారు పతకాలు సొంతం చేసుకుంది. అదే ఏడాది తెనాలిలో రాష్ట్ర పోటీల్లో బంగారు పతకం, అక్కడే జరిగిన జాతీయ పోటీల్లో బంగారు పతకం సాధించి అందరి ప్రశంసలందుకుంది. అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన సుష్మి 2022 జులైలో థాయ్‌లాండ్‌లో జరిగిన జంప్‌రోప్ అండర్-15 చాంపియన్‌షిప్‌లో వెండిపతకం సాధించి దేశ ప్రతిష్టను ఇనుమడింప చేసింది. ఇదే స్ఫూర్తితో ముున్ముందు మరింత ఉత్తమంగా రాణించి పతకాలు సాధించడమే ధ్యేయంగా సాధన చేస్తున్నానని సుష్మి తెలిపారు.

శాస్త్రీయ నృత్యంలో దిట్ట శరణ్య

ఆత్మకూరు : పట్టణంలోని మల్లినేని గోపి, వినోద దంపతుల కుమార్తె శరణ్య 8వ తరగతి చదువుతూనే శాస్త్రీయ సంగీతంలో రాణిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. సంగీత నృత్య విద్యాలయంలో క్రమం తప్పకుండా నృత్యసాధన చేసి పలు ప్రాంతాల్లో నృత్య పోటీలు, ప్రదర్శనల్లో పాల్గొని ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఎన్నో బహుమతులను అందుకుంది.

కాలు కదిపితే నాట్య మయూరే..



ఆత్మకూరు : పట్టణంలోని చంద్రశేఖర్, శాంతిల కుమార్తె లక్ష్య. పదవ తరగతి చదువుతున్న లక్ష్య కూచిపూడి నాట్యమంటే మహా ఇష్టం. ఇది గమనించిన తల్లిదండ్రులు లక్ష్యను ప్రోత్సహించి, సంగీత నృత్య విద్యాలయంలో చేర్పించారు. చదువుతోపాటు నృత్యంలో రాణిస్తూ అందరి మన్ననలు అందుకుంటోంది. జిల్లాలోని పలు ప్రాంతాలతోపాటు హైదరాబాద్, శ్రీశైలం తదితర పట్టణాల్లో సైతం నృత్య ప్రదర్శనలు ఇచ్చి అబ్బురపరిచింది. హైదరాబాద్‌లో జరిగిన నృత్యప్రదర్శలో తన సత్తా చాటి నాట్య కిరణ అవార్డును అందుకొని ప్రముఖుల ప్రశంసలు అందుకుంది.

నాట్య కిరణాలు ఈ అక్కాచెల్లెళ్లు



దీపిక



గీతిక

ఆత్మకూరు : చెర్లోయడవల్లి గ్రామానికి చెందిన కల్యాణ్‌కుమార్, రాధికల కుమార్తెలు దీపిక, గీతిక. దీపిక వయసు ఎనిమిదేళ్లు. చెర్లోయడవల్లి ప్రభుత్వ పాఠశాలలో మూడవ తరగతి చదువుతోంది. ఇక గీతిక వయసు 12 ఏళ్లు. చెల్లెలు చదివే పాఠశాలలోనే 7వ తరగతి చదువుతోంది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కూచిపూడి నృత్యాన్ని అభ్యసించి, పలు ప్రాంతాల్లో నృత్య ప్రదర్శనలు ఇవ్వడంతోపాటు పలు పోటీల్లో పాల్గొంటూ తమ ప్రతిభను చాటుకున్నారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యులు డాక్టర్ భారతి చేతుల మీదుగా నాట్య కిరణ అవార్డులను అందుకున్నారు.

కుస్తీ పోటీల్లో అర్చన అదుర్స్



ఆత్మకూరు : మండలంలోని బట్టేపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న అర్చన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో బంగారు పతకం సాధించింది. పెంచలయ్య, ఆదిలక్ష్మి దంపతుల కుమార్తె అర్చనకు ఆటలంటే ఎంతో ఇష్టం. వ్యాయామ ఉపాధ్యాయుడు కె వెంకటకృష్ణయ్య తన సొంత ఖర్చులతో కుస్తీ పోటీలకు శిక్షణ ఇచ్చాడు. గత ఏడాది విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి మూడు రోజుల పాటు చిత్తూరు జిల్లా యాదమరిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో అండర్-17, క్యాటగిరి 69 కేజీ విభాగంలో అర్చన తన సత్తా చాటి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. జాతీయస్థాయి పోటీలకు ఎన్నికైంది. వచ్చే నెలలో ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో విజయం సాధించేందుకు సన్నద్ధమవుతోంది.

పంచ్ కొడితే పతకమే!

కోవూరు : స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎస్ హర్షిణి బాక్సింగ్‌లో సత్తాచాటుతోంది. ఓ వైపు చదువులో ఉన్నతంగా రాణిస్తూనే రాష్ట్రస్థాయి పోటీల్లో ఇప్పటికే ఐదు కాంస్య పతకాలు, ఓ రజిత పత కాన్ని కైవసం చేసుకుంది. రాజ మండ్రి, విజయవాడ, విజయనగరం తదితర ప్రాంతాల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో తన ప్రతిభను చాటి ప్రముఖులతో శభాష్ అనిపించుకుంది. బాక్సింగ్ అసోసియేషన్ నిర్వహించిన పోటీ ల్లోనూ రెండు కాంస్య పతకాలు సాధిం చింది. తిరుపతిలో జరిగిన సీఎం కప్ పోటీలో పాల్గొని రజితపతకం అందుకుంది.



ఎత్తుకు పైఎత్తులు వేస్తూ..



బుచ్చిరెడ్డిపాళెం : ఓ సామాన్య రైతు కుటుంబానికి చెందిన గొట్టేటి ప్రసాద్‌రెడ్డి, సుకన్యల కుమార్తె హిమతేజశ్విని చదరంగంలో తన ప్రతిభను చాటుతూ అనేక పతకాలు కైవసం చేసుకుంది. 9వ తరగతి చదువుతున్న హిమతేజస్విని ఇంటర్నేషనల్ మాస్టర్ రవితేజ వద్ద శిక్షణ పొందుతోంది. 2022లో అండర్-19 రాష్ట్ర బాలికల చాంపియన్ షిప్ కైవసం చేసుకుంది. గత నెలలో జరిగిన 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 బాలికల విభాగంలో మొదటి స్థానం, ఇటీవల మధ్యప్రదేశ్‌లోని నర్మదాపురంలో జరిగిన జాతీయస్థాయిలో పోటీలలో ప్రతిభను కనబరిచి, ప్రముఖుల అభినందనలు అందుకుంది.

'నంది' విజేత..



కావలికి చెందిన కొండా మహేంద్ర, కవిత దంపతుల కుమార్తె చైత్రలక్ష్మి 6వ తరగతి చదువుతోంది. నాట్యాచార్యులు ముత్తంశెట్టి ఉమామహేశ్వరరావు శిక్షణ పొందిన ఈ బాలిక జిల్లాలోనే రాష్ట్రస్థాయిలో అనేక ప్రదర్శనలు ఇచ్చింది. హైదరాబాదులోని రవీంద్రభారతిలో భారత్ ఆర్ట్స్ అకాడమి నిర్వాహకులు నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో చైత్రలక్ష్మి కూచిపూడిలో ప్రతిభ కనబరిచి నంది అవార్డు అందుకుంది. అలాగే తిరుపతిలో శ్రీకృష్ణదేవర ట్రస్ట్ నిర్వహించిన రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీల్లోనూ ప్రథమ బహుమతి అందుకుంది.

- కావలి టౌన్ (ఆంధ్రజ్యోతి)



డీఆర్వోకు వినతిపత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు

25 నుంచి 108 ఉద్యోగుల సమ్మె

● వెంటనే సమస్యలు పరిష్కరించాలి : డీఆర్వోకు వినతి

నెల్లూరు (వైద్యం), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా 108 అంబులెన్స్ వాహనాల్లో పనిచేసే ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేదంటే ఈ నెల 25 నుంచి సమ్మెలోకి వెళతామని 108 సర్వీసెస్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. ఈ మేరకు బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్‌కు వినతి పత్రం అందించారు. యూనియన్ గౌరవాధ్యక్షుడు సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలిపామన్నారు. అయితే అరబిందో సంస్థ యాజమాన్యం, అధికారులు సమస్యలు పరిష్కరించలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో 108 సర్వీసుల బాధ్యతను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. 108 ఉద్యోగులకు వైద్య ఆరోగ్యశాఖలోని ఇతర ఖాళీల్లో అర్హతను బట్టి వెయిటేజీ ఇవ్వాలని, పైలెట్లకు ఆర్టీసీలో డ్రైవర్లుగా వెయిటేజీ ఇచ్చి నియామకాలు చేప ట్టాలని కోరారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఉద్యోగులను వారి స్వంత జిల్లాలకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి నరసింహారావు, కోశా ధికారి శ్రీనివాసరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ మహేష్ పాల్గొన్నారు.

ఇదేం 'న్యాయ'ం!?

● 'లా' పరీక్షల్లో గందరగోళం

● విద్యార్థులు, ఇన్విజిలేటర్ల మధ్య వాగ్వాదం

నెల్లూరు (విద్య, ఆంధ్రజ్యోతి) : నగరంలోని వీఆర్ పీజీ కళాశాలలో జరుగుతున్న న్యాయ విద్యార్థుల 3, 5 సంవత్సరాల సెమిస్టర్ పరీక్షల్లో బుధవారం గందరగోళం నెలకొంది. ఇష్టానుసారంగా పరీక్షలు నిర్వహిస్తున్నారంటూ విద్యార్థులు, ఇన్విజిలేటర్ల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం చోటు చేసుకుంది. నగదు ఇవ్వలేదన్న అక్కసుతో తమను డీబార్ చేసేందుకు స్క్వాడ్ సభ్యులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. కొంతమంది వద్ద నగదు తీసుకుని ఇష్టానుసారంగా పరీక్షలు రాసేందుకు అనుమతి ఇచ్చిన ఇన్విజిలేటర్లు, స్క్వాడ్ సభ్యులు తమను మాత్రం వేధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడటంతో పాటు విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



టీడీపీ నాయకులకు సర్దిచెబుతున్న పోలీసులు

2 గంటలు.. 54 ప్రశ్నలు

● వైసీపీ నేత కాకాణిని విచారించిన ముత్తుకూరు పోలీసులు

● సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టారని అభియోగం

● వైసీపీ బలప్రదర్శనను అడ్డుకున్న టీడీపీ

ముత్తుకూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : సీఎం చంద్రబాబు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆయన తనయుడు రాజగోపాల్‌రెడ్డిలపై సోషల్ మీడియాలో అసభ్యకర వ్యాఖ్యలతో పోస్టులు పెట్టారని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్ ఫిర్యాదు చేసిన కేసులో బుధవారం వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముత్తుకూరు పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు చేద్దామన్న హడావుడికి టీడీపీ నాయకులు చెక్ పెట్టారు. పోలీసుల విచారణకు పిలిస్తే నియోజకవర్గ నాయకులను వెంటబెట్టుకుని కాకాణి ర్యాలీగా రావడానికి ప్రయత్నించారు. దీనిపై టీడీపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ముత్తుకూరు ప్రధాన కూడలిలో టీడీపీ నాయకులు సమావేశమై స్టేషన్‌కి కాకాణి మాత్రమే రావాలని వైసీపీ నాయకులు వస్తామంటే అడ్డుకుంటామని స్పష్టం చేశారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. కాకాణితోపాటు వచ్చిన వైసీపీ నాయకులను ముత్తుకూరు శివార్లలోనే పోలీసులు ఆపేశారు. కాకాణి ఒక్కరే స్టేషన్‌కు రావాలని కృష్ణపట్నం సీఐ రవినాయక్ స్పష్టం చేశారు. నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు అక్కడకు చేరుకుని ఇరువర్గాలకు నచ్చజెప్పి, విచారణకు సహకరించాలని కోరారు. చివరకు మధ్యాహ్నం 12గంటలకు కాకాణి లాయర్‌తో కలిసి ముత్తుకూరు స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. 2గంటలపాటు సీఐ రవినాయక్ ఆధ్వర్యంలో 54 ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. విచారణ అనంతరం కాకాణి మాట్లాడుతూ తనపై అక్రమ కేసులు బనాయించారని కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, నీలం మల్లికార్జున యాదవ్, ఈదూరు రామ్మోహన్‌రెడ్డి, ఈపూరు మునిరెడ్డి, కోదండయ్య, శ్రీధర్‌రెడ్డి, శివకృష్ణ, శ్రీనివాసులు, మత్స్యకార నాయకులు జనార్ధన్, ఈశ్వరయ్య, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

ఎలా తప్పించుకుందాం!

(5వ పేజీ తరువాయి)

జారీ చేశారు. ఇప్పుడిప్పుడే వారు కూడా వివరణ ఇస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తికా గానే క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి విచారణ జరగాల్సి ఉంది. ఇది జరిగితే హౌసింగ్ శాఖలోని పలువురు అధికారుల బండారం బయటపడుతుంది. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి విచారణ జరగకుండా ఆపుకునేందుకు రాష్ట్రస్థాయిలో ఒత్తిళ్లు తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది.

● **ఇటీవల రహస్య సమావేశం**

నెల్లూరులో ఇటీవల హౌసింగ్ అధికారులు రహస్య సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఈ సమావేశానికి గత ప్రభుత్వంలో పనిచేసి పదవీ విరమణ చేసిన పలువురు అధికారులతోపాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కూడా పాల్గొన్నారు. విజిలెన్సు విచారణలో అక్రమాలు బయట ఎడకుండా ఏం చేయాలన్నదానిపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పెద్దసంఖ్యలో ఉంటారు కాబట్టి వారిని ముందుపెట్టి, కథ నడిపిస్తే తప్పించుకోవచ్చని కొందరు సూచించినట్లు ప్రచారం నడుస్తోంది. ఆ క్రమంలోనే ఇటీవల భారీ సంఖ్యలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లను తీసుకుని ఓ ఎమ్మెల్యే వద్దకు వెళ్లారు. హౌసింగ్‌లో జరిగిన అక్రమాలపై ఆ ఎమ్మెల్యే ప్రశ్నించగా ఒకరి వద్ద సమాధానం లేకుండా పోయింది. అలానే వీరంతా కలిసి విజయవాడలో ఓ మంత్రిని కలిసినట్లు తెలుస్తోంది. విచారణ పేరుతో విజిలెన్సు అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని, విజిలెన్సు విచారణను ఆపాలని కోరినట్లు హౌసింగ్ శాఖలో చర్చించుకుంటున్నారు.

● **అనేకమందిపై ఆరోపణలు**

పేదల ఇళ్ల నిర్మాణ పథకం గృహ నిర్మాణ శాఖలోని కొందరు అధికారులకు కాసులు కురిపించింది అనేది బహిరంగ రహస్యం. వైసీపీ ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాలు మొదలైనప్పటినుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆప్షన్-3 కింద ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాల్సి ఉంది. అయితే ఆ నిర్మాణ బాధ్యతలను ఒక పద్ధతి అంటూ లేకుండా, ఎవరికంటే వారికి కాంట్రాక్టులు అప్పగించారు. ఈ క్రమంలోనే భారీ అవినీతి చోటుచేసుకుంది. కాంట్రాక్టర్లు ఇళ్లు నిర్మించకపోయినా బిల్లులు చెల్లించారు. ఇసుక, స్టీల్, సిమెంట్ వంటి మెటీరియల్‌ను పక్కదారి పట్టించారు. నిర్మించిన ఇళ్లు కూడా నాసిరకంగానే ఉన్నాయి. ఇళ్ల నాణ్యతపై విచారణ జరిపితే మరిన్ని అవినీతి అధికారుల బాగోతాలు వెలుగులోకి వస్తాయి. గతంలో పనిచేసిన కొందరు అధికారులు ఈ అక్రమాల వెనుక కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. వీరిపై అప్పట్లోనే హౌసింగ్ విజిలెన్సు విభాగానికి ఫిర్యాదులు అందగా ఆ విభాగం విచారణ కూడా చేపట్టింది. జిల్లాలో అనేక అవకతవకలు జరిగినట్లు నిర్ధారించి నివేదికలు సమర్పించాయి. కానీ నాడు ఒక్కరిపై కూడా చర్యలు తీసుకోలేదు. ఆ నివేదికలను ఇప్పుడు బయటకుతీస్తే చాలా విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

అవసరానికి మించి అందుబాటులో ఎరువులు

● డీఏవో సత్యవాణి

నెల్లూరు(వ్యవసాయం), (ఆంధ్రజ్యోతి): కందుకూరు సబ్ డివిజన్ పరిధిలో అన్ని రకాల ఎరువులు అవసరానికి మించి అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి పీ సత్యవాణి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కందుకూరు, వలేటివారిపాళెం, గుడ్లూరు, లింగసముద్రం, ఉలవపాడు మండలాల పరిధిలో మొత్తం 136 హెక్టార్లలో వరి, 464 హెక్టార్లలో మినుము, 251 హెక్టార్లలో మిరప, 393 హెక్టార్లలో పొగాకు సాగు చేస్తున్నారని తెలిపారు. వీటికి సంబంధించి యూరియా 578 మెట్రిక్ టన్నులు, డీఏపీ 710, ఎంవోపీ 55, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ 362 టన్నులు చొప్పున అవసరానికి మించి అందుబాటులో ఉన్నాయని వివరించారు. అన్ని ఎరువులను ఎమ్మార్పీకే విక్రయించాలని, రైతులకు రశీదు ఇవ్వాలని, అమ్మ కాల ధరలు, నిల్వ వివరాలు నోటీసు బోర్డులో చూపాలని విక్రయదారులకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. లైసెన్సు తీసుకున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువులు తెచ్చుకోవాలని సూచించారు.

అలుగు పారితే ముంపే!

ఈ భవనం ముందున్న ప్రహరీ నిర్మించింది ఏదో నగరంలో డ్రైనేజీ కాలువపై అనుకుంటే పొరపాటే. కలువాయి మండలం కుల్లూ రు చెరువు నుంచి అలుగు నీటిని పెన్నానదిలోకి తీసుకుపోయే అలుగువాగుపై నిర్మాణం ఇది. వెంకటరెడ్డిపల్లి సమీపంలో 2500 క్యూసెక్కుల నీటి పారుదల ఉన్న వాగు ఆక్రమణకు గురికావడంతో చెరువు అలుగుపారితే ఆయకట్టు పొలాలు మునగాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల సోమశిల కండలేరు కాలువ ఎస్కేప్ గేట్లు దెబ్బతిని వచ్చిన నీటితో కుల్లూరు చెరువు అలుగు పారింది. అలుగువాగు ఆక్రమణల కారణంగా నీరు పొంగి సమీప పొలాలను ముంచెత్తింది. పొదలకూరు-సోమశిల రోడ్డు కూడా దారుణంగా దెబ్బతిన్నది. స్పందించిన తెలుగుగంగ అధికారులు అలుగువాగు ఆక్రమణలపై ఇరిగేషన్ అధికారులకు లేఖ రాశారు. దీంతో రెండు రోజుల క్రితం ఇరిగేషన్ అధికారులు కూడా సర్వే చేసి అలుగువాగు హద్దులు నిర్ణయించాలని తహ సీల్దారుకు లేఖ అందజేశారు.



- కలువాయి (ఆంధ్రజ్యోతి)

చేపా చేపా దొరకవా..!

తుపాను ప్రభావంతో కావలి మండాటి చెరువు నిండి కలుజు ఎక్కి పారుతోంది. ఈ సందర్భంగా ఉదయం నుంచి చేపలు పట్టేందుకు యువకులు, స్థానికులు కాలువలోకి దిగారు. చాలా వాటిని ఇళ్లకు తీసుకెళ్లారు. ఎక్కువగా పట్టుకున్న మరికొందరు ట్రంకురోడ్డులో అమ్మకానికి ఉంచారు. వీటని కొనుగోలు చేసేందుకు జనం కూడా ఎగబడ్డారు.

- కావలి, (ఆంధ్రజ్యోతి)



చిన్న వెండి నందిపై శివపార్వతులు

కార్తీక మాసోత్సవాల్లో భాగంగా నెల్లూరులోని మూలస్థానేశ్వరస్వామి ఆలయంలో బుధవారం రాత్రి చిన్న నంది వాహనంపై శివపార్వతులకు ప్రాకారోత్సవం జరిగింది. ఉదయం మహారుద్రాభిషేకం, సాయంత్రం ప్రదోషకాల అభిషేకా లు, పూజలు, పూలంగిసేవ జరిగాయి. రాజరాజేశ్వరి ఆలయంలోని మీనా క్షి సమేత సుందరేశ్వరస్వామికి కూడా ఉదయం మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, సాయంత్రం ప్రదోషకాల అభిషేకాలు జరిగాయి.

- నెల్లూరు (సాంస్కృతికం), (ఆంధ్రజ్యోతి)





ఉదయగిరిలో నర్సరీని పరిశీలిస్తున్న డీఎఫ్‌వో మహబూబ్‌బాషా

అటవీ శాఖలో 102 ఉద్యోగాల భర్తీకి చర్యలు

● డీఎఫ్‌వో మహబూబ్‌బాషా

ఉదయగిరి రూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): జిల్లాలో అటవీ శాఖలో ఖాళీగా ఉన్న 102 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా అటవీ శాఖాధికారి మహబూబ్‌బాషా పేర్కొన్నారు. బుధవారం ఉదయగిరి రేంజ్ పరిధిలోని కనియంపాడు, విరువూరు ప్లాంటేషన్‌లతోపాటు దుర్గంపల్లి నర్సరీలను ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక అటవీ శాఖా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు బేస్‌క్యాంపు, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బందిని పెంచడంతోపాటు అవసరమైన ప్రాంతాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వం జిల్లాలో ఖాళీగా ఉన్న 102 ఎఫ్‌ఎస్‌వో, ఎఫ్‌బీవో, ఏబీవోల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకొంటుందన్నారు. ఇప్పటికే ఎర్రచందనం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. వనసంరక్షణ సమితుల ఆధ్వర్యంలో సుమారు 3,500 హెక్టార్ల జామాయిల్ నరుకుడుకి సిద్ధంగా ఉందన్నారు. సుమారు 1,02,480 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ఈ-వేలంలో ప్రతిష్ఠ ట్రేడర్స్ టన్ను రూ.8,100 కోడ్ చేసి దక్కించుకొందన్నారు. జామాయిల్ టన్ను ధర రికార్డుస్థాయిలో పలకడంతో అటు ప్రభుత్వానికి, ఇటు వీఎస్‌ఎస్‌లకు ఆదాయం చేకూరిందన్నారు. అనంతరం సంబంధిత రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారి బీఎస్ కుమార్‌రాజా, డీఆర్వో ప్రసాద్, ఎఫ్‌ఎస్‌వో వెంకటయ్య, ఎఫ్‌బీవోలు వెంకటేశ్వర్లు, భాను, ఏబీవో లక్ష్మీప్రసన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిల్లర దుకాణంలో చోరీ

కలిగిరి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలోని అంకమ్మ తల్లి జనరల్‌స్టోర్స్ దుకాణంలో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. బాధితుని వివరాల మేరకు.. వ్యాపారం ముగిసిన తరువాత షట్టర్‌కి తాళాలు వేసి ఇంటికి వెళ్లారు. బుధవారం ఉదయం 4గంటల సమయంలో దుకాణం వద్దకు వచ్చేసరికి తాళాలు పగులకొట్టి ఉండటాన్ని గమనించి దుకాణం తెరచి చూడగా క్యాష్ కౌంటర్‌లోని రూ.1.50లక్షలు నగదు చోరీ అయినట్లు గుర్తించాడు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్‌ఐ ఉమాశంకర్ దుకాణాన్ని పరిశీలించి వివరాలు సేకరించి విచారణ చేపడతామన్నారు.



దుకాణాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ ఉమాశంకర్

ఎల్‌జీ షోరూమ్‌లో రూ.66వేల చోరీ

నెల్లూరు(క్రైం), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని ఆమని గార్డెన్స్ వద్ద ఉన్న ఎస్‌ఎస్ డిజిటల్స్ ఎల్‌జీ బెస్ట్ షాపీలో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు షోరూమ్ పైకప్పు రేకులు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. క్యాష్ కౌంటర్‌లో ఉన్న రూ.66 వేల నగదును దోచుకెళ్లారు. షాపు యజమాని తిలక్ ఉదయం దుకాణం తెరవగా సీలింగ్ పగిలి ఉండటం, కౌంటర్‌లో నగదు లేకపోవడంతో దర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ రోశయ్య, క్లూస్ టీమ్ ఘటన స్థలాన్ని పరిశీలించాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



షోరూమ్‌లో విచారిస్తున్న ఇన్‌స్పెక్టర్ రోశయ్య

రైలు ఢీకొని వివాహిత మృతి

కోవూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని లేగుంటపాడుకు చెందిన గండుబత్తిన సరోజనమ్మ(60) బుధవారం పడుగుపాడు రైల్వే స్టేషన్ సమీపంలోని రైలుగేటు దాటుతుండగా తిరుపతి--సికింద్రాబాద్ మధ్య నడిచే వందేభారత్ రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. రైల్వే పోలీసుల కథనం మేరకు.. ఇంటికి అవసరమైన సామగ్రి కొనుగోలు చేసేందుకు ఆమె తన భర్త పుల్లయ్యతో కలిసి లేగుంటపాడు నుంచి ఇనమడుగు రోడ్డు కూడలికి బస్సులో చేరుకున్నారు. ఇనమడుగు రోడ్డు కూడలిలో దిగిన వారు నడిచి కోవూరుకు చేరుకునే క్రమంలో రైల్వే గేటు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొంది. వేగంగా వచ్చే రైలు శబ్దం వినిపించకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు అంటున్నారు. కళ్ల ముందే రైలు ఢీకొని భార్య మృతి చెందడంతో పుల్లయ్య దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన గుండెలవిసేలా రోదించడం అందర్నీ కంట తడిపెట్టించింది. ఘటనా స్థలికి చేరుకున్న కావలి రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతదేహం ఎదుట విలపిస్తున్న భర్త పుల్లయ్య

కిడ్నాప్ కేసులో నిందితుల అరెస్టు

కావలి రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన కేసులోని ఇద్దరు నిందితులను బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద రెండవ పట్టణ సీఐ గిరిబాబు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల మేరకు జనవరి 11న గుడ్లూరు మండలం రామాయపట్నం బాలిక మిస్సింగ్ అయినట్లు కేసు అయ్యింది. 15న ఆ కేసును పోక్సోయాక్టు కింద మార్చి ప్రకాశం జిల్లా కొత్తపట్నం నాయుడు వంశీక్రిష్ణను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఈ కేసులో అప్పటి నుండి తప్పించుకుని తిరుగుతున్న ప్రకాశం జిల్లా కొత్తపట్నం గోపిరాజు, వాయిల గోపిక్రిష్ణలను అదుపులోకి తీసుకున్నారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	112
లేయర్ లైవ్	110
స్కిన్ చికెన్	210
స్కిన్‌లెస్	234
లేయర్	187

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.7246
వెండి కిలో ధర	రూ. 92,300
వెండి ఒక గ్రాము	రూ.95.30

ఆధార్ ఉంటేనే స్టాంపులు

దస్తావేజుల రిజిస్ట్రేషన్లకు వాడే నాన్ జుడీషియల్ స్టాంపుల అమ్మకాల తీరును సంస్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూను కుంది. ఆ స్టాంపుల అమ్మకాల్లో అక్రమా లను అరికట్టడానికి కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. వైసీపీ ప్రభుత్వం ఈ-స్టాం పింగ్ ను ప్రవేశపెట్టి ప్రజల నుంచి వ్యతిరేకతను మూట గట్టుకుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం నాన్ జుడీషియల్ స్టాంపుల వైపే మొగ్గు చూపింది. ఇందుకు అనుగుణంగా నాసిక్ నుంచి పెద్ద సంఖ్యలో స్టాంపులను తెప్పించి అన్ని జిల్లాలకు సరఫరా చేసింది.

- అమ్మకాల్లో నూతన విధానం
- అక్రమాల నియంత్రణకు నిబంధనలు
- ఎక్కడ ఎన్ని ఉన్నాయో తెలుసుకునే వ్యవస్థ
- కొరతను అరికట్టే చర్యలు

నెల్లూరు(హరనాథపురం), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నాన్ జుడీషియల్ స్టాంపులు కావాలంటే గతంలో ఒక ఫారంలో పేరు, డినామినేషన్, చిరునామా తదితర వివరాలు నమోదు చేసి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇస్తే స్టాంపులు ఇచ్చే వారు. ప్రత్యేక స్టాంపు వెండర్ల ద్వారా కూడా వీటిని అమ్ముతుంటారు. అయితే కొందరు వెండర్లు ఎక్కువ సంఖ్యలో స్టాంపులు కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయించే వారన్న విమర్శలున్నాయి. స్టాంపు కాగితాలపై పాత తేదీలను వేసి ఇవ్వడంతో న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యేవి. నకిలీ స్టాంపులుకూడా కొన్ని చోట్ల బహిర్గతమయ్యాయి. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని నిర్ణయించింది. ఇందుకు కోసం కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది.

ఆధార్ తప్పనిసరి

ఒకటి కొన్నా, అంతకన్నా ఎక్కువగా నాన్ జుడీషియల్ స్టాంపుల కొను గోలు చేసినా కొత్త విధానంలో మొత్తం వివరాలు కంప్యూటర్‌లో నమోదు చేసుకోవా ల్సిందే. స్టాంపులు పొందటానికి ఆధార్‌ను ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఆధార్ నెంబరును కూడా కంప్యూటర్‌లో నమోదు చేయాలి. వివరాల నమోదు తర్వాత కొనుగోలుదారుడి మొబైల్ నెంబరుకు ఓటీపీ వస్తుంది. దానిని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ కౌంటర్‌లో చూపిస్తే స్టాంపులు ఇస్తారు. ఒక వ్యక్తి ఐదు నుంచి 10 స్టాంపుల వరకు కొనుగోలు చేసుకోవచ్చు. ఆధార్ నెంబరు నమోదు చేయటం వల్ల ఎవరు, ఎన్ని స్టాంపులు కొనుగోలు చేశారో తెలుసుకోవచ్చు.

ఎన్ని ఉన్నాయో తెలిసిపోతుంది

స్టాంపుల విక్రయాల్లో గతంలో మాదిరిగా రికార్డుల్లో రాసి స్టాంపులు ఇచ్చే విధానానికి ప్రభుత్వం స్వస్తి పలికింది. రిజిస్టర్లు, అకౌంటు పుస్తకాలు కలిగి ఉండే స్టాంపు వెండర్లు కూడా ఇప్పుడు తప్పని సరిగా కంప్యూటర్, ప్రింటర్ కొనుగోలు చేయాల్సిందే. నూతన విధానంలో వెండర్ల వద్ద, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ కౌంటర్లలో ఏఏ స్టాంపులు ఎన్ని ఉన్నాయనే సమాచారాన్ని అధికారులు తెలుసుకునే అవకాశం కలిగింది. ఈ క్రమంలో విక్రయాలు తక్కువగా జరిగే కార్యాలయాల నుంచి ఎక్కువ వినియోగం ఉండే కార్యాల యాలకు స్టాంపులను తెప్పించుకునే వెసులుబాటు ఉంటుంది. తద్వారా స్టాంపుల కృత్రిమ కొరతకు కూడా చెక్ పడుతుంది. కాగా, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ఇటీవల 1.06 కోట్ల విలువైన నాన్ జుడీషియల్ స్టాంపులను సరఫరా చేసింది.



స్టాంపులు అందుబాటులో ఉన్నాయి

నాన్ జుడీషియల్ స్టాంపులు జిల్లాలోని అన్నీ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయి. కంప్యూటర్‌లో ఆధార్ నంబరు నమోదు చేసుకుని స్టాంపులు విక్రయిస్తారు. నగదును ఆన్‌లైన్‌లో చెల్లించే అవకాశమూ ఉంది. స్టాంపు వెండర్లు నిబంధనల ప్రకా రమే విక్రయాలు జరపాలి.

- ఐ విజయరాణి, జాయింట్ సబ్ రిజిస్ట్రార్



డిగ్రీ పరీక్షలకు 300 మంది గైర్హాజరు

వెంకటాచలం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): విక్రమ సింహపురి యూనివర్శిటీ పరిధిలోని అనుబంధ డిగ్రీ కళాశాలలో బుధవారం మధ్యాహ్నం జరిగిన డిగ్రీ ఐదో సెమిస్టర్ పరీక్షలకు 300 మంది విద్యార్థులు గైర్హాజరైనటు వీఎస్‌యూ పరీక్షల నిర్వాహణాధికారిణి డాక్టర్ ఆర్ మధుమతి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు మొత్తం 3,916 మంది విద్యార్థులకు గాను 3,616 మంది హాజరయ్యారు.

ఆర్టీసీలో హోటల్‌కు నోటీసులు

● రూ.4 వేలు జరిమానా

నెల్లూరు(క్రైం), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని ఆర్టీసీ ప్రధాన బస్టాండులో ఉన్న హోటల్‌కు ఆర్టీసీ డీఎం మురళీకృష్ణ బుధవారం రూ.4వేలు అపరాధ రుసుము విధించి నోటీసులు అందించారు. ఆ హోటల్ బోర్డులో ఉన్న ధరల కంటే అధికంగా వసూలు చేస్తున్నారని, పరిశుభ్రత పాటించడం లేదని ఇటీవల ఓ ప్రయాణికుడు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన డీఎం రూ.4వేలు అపరాధ రుసుము విధించారు. మరోసారి నిబంధనలు అతిక్రమిస్తే హోటల్ లైసెన్స్ రద్దు చేస్తామని నోటీసులు జారీ చేశారు.

టీడీపీ కార్యకర్తలపై కేసులు ఎత్తి వేయండి

● సీఎం చంద్రబాబును కోరిన కోటంరెడ్డి

నెల్లూరు (వైద్యం), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ హయాంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు. బుధవారం హిందూపురం ఎమ్మెల్యే, సినీ హీరో నందమూరి బాలకృష్ణతో కలిసి తాడేపల్లిలో చంద్రబాబును కలిశారు. నుడా ఛైర్మన్‌గా తనను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నుడా ఛైర్మన్‌గా నెల్లూరు జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. దీనివల్ల ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందన్నారు. కాగా, కోటంరెడ్డి రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను కూడా కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు.



చంద్రబాబును సత్కరిస్తున్న కోటంరెడ్డి దంపతులు, పక్కన నటుడు బాలకృష్ణ

మాతమ్మ ఆలయంలో చోరీ

నెల్లూరు రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు రూరల్ మండలం సౌత్‌మోపూరు గ్రామంలోని మాతమ్మ ఆలయంలో చోరీ జరిగింది. గ్రామస్తుల సమాచారం మేరకు.. ఆలయంలోని అమ్మవారికి సంబంధించిన సుమారు 6 బంగారు మంగళసూత్రాలు, ముక్కుపుడక అపహరణకు గురయ్యాయి. దుండగులు హుండీ పగలుకొట్టి అందులోని నగదును దోచుకెళ్లారు. సమాచారం అందుకున్న రూరల్ సీఐ జీ వేణు తన సిబ్బందితో కలిసి ఆలయాన్ని పరిశీలించారు. క్లూస్ టీంతో దర్యాప్తు నిర్వహించారు.

నేటి నుంచి ఇంటింట కేన్సర్ స్క్రీనింగ్

● న్యుమోనియా నివారణకు చర్యలు చేపట్టండి ● వైద్యాధికారులతో డీఎంహెచ్‌వో డాక్టర్ పెంచలయ్య

నెల్లూరు (వైద్యం), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఇంటింట కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను గురువారం నుంచి నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య ఆదేశించారు. బుధవారం ఆయన కార్యాలయంలో వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 4డీ స్క్రీనింగ్, పిల్లల్లో న్యుమోనియా నివారణకు విస్తృత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలోని వైద్యులు, సిబ్బంది తప్పని సరిగా ముఖ ఆధారిత హాజరు వేయాలని ఆదేశించారు. లేకపోతే జీతాలు నిలుపుదల చేస్తామని హెచ్చరించారు. ఏడీఎంహెచ్‌వో డాక్టర్ ఖాదర్‌వలి మాట్లాడుతూ క్షయ నిర్ధారణ పరీక్షలు, బీసీజీ వ్యాక్సిన్ పంపిణీ, హెచ్ఐవీ బాధితుల విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై సూచనలిచ్చారు. పిల్లల్లో న్యూమోనియాను ఎలా గుర్తించాలి, తల్లిదండ్రులకు ఎలా అవగాహన కల్పించాలో డీఐవో డాక్టర్ ఉమామహేశ్వరి వివరించారు. మలేరియా నివారణ అధికారి హుస్సేనమ్మ మాట్లాడుతూ ప్రతి మండలంలో 300 రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేయాలని, త్వరలో కేంద్ర బృందం జిల్లాకు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రిజిత, డీపీఎంవో డాక్టర్ రమేష్, డెమో కనకరత్నం, ఎస్‌వో సహన, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ పెంచలయ్య

బడికి దూరంగానే బాలలు!

- అధికారిక లెక్కల ప్రకారం 9,019 మంది
- క్షేత్రస్థాయిలో అంతకుమించి..
- సత్ఫలితాలివ్వని 'నేను బడికిపోతా' కార్యక్రమం?

నెల్లూరు (విద్య, ఆంధ్రజ్యోతి) : విద్యాహక్కు చట్టం ప్రకారం బడిఈడు పిల్లలంతా పాఠశాలల్లోనే ఉండాలి. ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నా చాలామంది చిన్నారులు బడిబయటే ఉంటున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. జిల్లాలో 6-14 సంవత్సరాలలోపు వయసు కలిగి బడిలో చేరి మధ్యలో మానేసిన వారి సంఖ్య అధికారిక లెక్కల ప్రకారం 9,019 మందిని ఇప్పటికే గుర్తించారు. వీరందరినీ బడిలో చేర్పించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు పరుగులు తీస్తున్నారు. అయితే, అధికారులు చెబుతున్న లెక్కకుమించి వారి కంటపడని వారు ఎంతోమంది గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బాలకార్మికులుగా కొనసాగుతున్నారు.

● సత్ఫలితాలు ఏవీ!?

బడి మానేసిన వారు, బడిఈడు ఉండి బడిలో చేరని వారిని గుర్తించడానికి ఈ విద్యాసంవత్సరం ఆరంభంలోనే 'నేను బడికిపోతా' కార్యక్రమాన్ని నిర్దేశించారు. గతంలో 14 ఏళ్లలోపు వయసు కలిగిన బాలలను మాత్రమే నమోదు చేస్తుండగా ప్రస్తుతం 18 ఏళ్లలోపు వారినీ బడిఈడు పిల్లలుగానే గుర్తించి వివరాలు సేకరించారు. పిల్లల తల్లిదండ్రులు నిరక్షరాసులు కావడంతోపాటు చుట్టూ ఉన్న పరిస్థితుల కారణంగా ఆయా వయసు కలిగిన పిల్లలను చదువుపై ఆసక్తి చూపడంలేదని వివిధ సర్వేల ద్వారా వెల్లడైంది. దీంతో నూతన ప్రభుత్వం కొత్తదనంతో చైతన్య కార్యక్రమాలు, ర్యాలీలు, సదస్సులు నిర్వహించడం ద్వారా పిల్లల తల్లిదండ్రులకు చదువు ప్రాధాన్యం వివరించేలా నెలరోజులపాటు కార్యక్రమాలు నిర్వహించారు. అయితే, క్షేత్రస్థాయిలో సత్ఫలితాలను మాత్రం ఇవ్వలేదు. ప్రధానంగా ఐదో తరగతిలో ఉత్తీర్ణులైన వారు ఆరోతరగతి ప్రవేశాలకు వెళ్లకపోవడం, ఆరేడు తరగతుల తరువాత ఇంటికే పరిమితమై చదువుకు దూరమవుతున్నారు. జిల్లాలో దాదాపు 10వేల మందికి పైగానే బడిబయట పిల్లలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాదికారులు దీనిపై దృష్టి సారించి బడిబయట పిల్లలను బడిలో చేర్పిస్తారో లేదో వేచి చూడాల్సిందే.

ఒప్పందాల జీవో విడుదల చేయాలి

● లేకుంటే 18న కలెక్టరేట్ ఎదుట ధర్నా ● ఆశా వర్కర్స్ యూనియన్

నెల్లూరు (వైద్యం) నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాలపై వెంటనే జీవో విడుదల చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆశా వర్కర్స్ సమస్యలపై ఈ ఏడాది ఫిబ్రవరి 9న జరిగిన ఒప్పందాలపై ఇప్పటి వరకు సర్క్యులర్ ఇవ్వకపోవడం తగదన్నారు. దీంతో ఆశాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. కొత్త రికార్డు గత ఏప్రిల్ నుంచి నిర్వహించాల్సి ఉండగా నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. జీవో విడుదల చేయకుంటే ఈ నెల 18న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆశాలు సుజాత, లత పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అన్నపూర్ణమ్మ

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

TOLET

నెల్లూరు బీఎస్ఎన్ఎల్ ఆఫీసు ఎదురుగా ఆరాధీధిలో ఫస్ట్‌ఫ్లోర్ 1400Sqft, సెకండ్‌ఫ్లోర్ 1400Sqft, మొత్తం 2800Sqfts ఆఫీసులకు మరియు కమర్షియల్స్‌కు బాడుగకు ఇవ్వబడును. సం.ప్ర.సెల్:86391 48656, 94932 35395

AJR-193831

బంగారం కొనబడును/అమ్మబడును

బ్యాంకుల మరియు వివిధ ఫైనాన్స్ సంస్థల్లో ఉన్న బంగారాన్ని విడుదల చేసి, ఆ రోజు రేటు ప్రకారం నగదు అందించబడుతుంది. మీరు కోరుకున్న డిజైన్‌లో మీకు నగలు తయారు చేసి అందించబడతాయి. ఫోన్: 83281 12721

AJR-193940

WANTED

HDFC Life Insurance కంపెనీలో పనిచేయుటకు అడ్వైజర్లు కావలెను. రిటైర్డు ఉద్యోగులు, వ్యాపారస్తులు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు ప్రాధాన్యత ఇవ్వబడును. వయసు: 35+, చదువు: డిగ్రీ ఆపైన సం.ప్ర. సెల్: 95028 53505

AJR-193941

TOURS&TRAVELS

42 years experience సాయికళ టూర్స్ & ట్రావెల్స్ మదనపల్లె 1) సింగపూర్, మలేషియా 5N/6D, 80000/- తేది: 20-01-25, 2) శ్రీలంక 6N/7D, 52220/- తేది: 27-01-25, సం.ప్ర. సెల్: 94403 59204

AJT-1151

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

న్యూస్ బాక్స్

బాధ్యతల స్వీకరణ

అల్లూరు, నవంబరు 13, (ఆంధ్రజ్యోతి): వ్యవసాయాధికారిగా వెంకటేశ్వర్లు బుధ వారం బాధ్యతలు స్వీకరించిచారు. రబీ సీజ న్‌లో వ్యవసాయ అవసరాలకు సంబం ధించి ఏ సమయంలో అయినా వచ్చి కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు.

నారుమడుల పరిశీలన

బిట్రగుంట, నవంబరు 13. (ఆంధ్రజ్యోతి): మండల వ్యవసాయ అధికారిని విజయలక్ష్మీ విశ్వనాథరావుపేట, తాళ్లూరు, కొత్తూరులో బుధవారం రైతులు పోసిన పలు నారుమడులను పరిశీలించారు. కొత్తూరు గ్రామ శివారులోని వరినారుమడిలో నిల్వ ఉన్న వర్షపు నీరును రైతులతో తొలింపజేశారు. తాళ్లూరులో పొల్లాలకు పైనుంచి వర్షపు నీరు వస్తుండటంతో నారుమడికి ఇరువైపుల కాలువలు తీసుకోవాలని సూ చించారు. రైతుల అవసరార్థం యూరియా అందుబాటులో ఉందన్నారు. కార్యక్ర మంలో వ్యవసాయ సహాయకులు గాంధీ, వర్షిత, రైతులు తదితరులు ఉన్నారు.

చెత్తా,చెదారం తొలగింపు



డ్రైనేను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

కావలి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): భారీవర్షాలతో స్థానిక రామమూర్తి పేట, ఏఎం బేకరి ప్రాంతం, మందాటిచెరువు సమీపంలోని ప్రధాన డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకపోయి వర్షపు నీరు పారుదలకు ఆటంకం కలిగింది. ఈ విషయం మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ దృష్టికి తీసు కెళ్లగా ఆయన కార్మికులను తీసుకొచ్చి దగ్గరుండి చెత్తను తొలగింపజేశారు.

నేడు డయల్ యువర్ డీఎం

ఉదయగిరి రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఉదయగిరి ఆర్టీసీ డిపో పరిధిలో తిరుగుతున్న బస్సుల సౌకర్యాలు, లా జిస్టిక్ సేవలపై ప్రజలు, ప్రయాణికుల నుంచి తగు సూచనలు, సలహాల కోసం గురువారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11నుంచి 12గంటల్లోపు 9959225095కు ఫోన్ చేసి సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు తగిన సూచనలు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించండి



పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

ఉదయగిరి రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల ఆవరణలో మొ క్కలు నాటి సంరక్షించాలని ఎంఈవో-2 తోట శ్రీనివాసులు సూచించారు. బుధవారం స్థానిక దళితవాడ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాలలకు పరిశుభ్రత, పచ్చదనం ఎంతో అవసరమన్నారు. అనంతరం విద్యార్థుల అభ్యసన, పఠనా సామర్థ్యాలను పరిశీలించడంతోపాటు మధ్యాహ్న భోజనాన్ని రుచిని పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు షబ్బీర్, ఉపాధ్యాయుడు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయండి

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పొగాకు పంట సాగు చేసి నష్టపోకుండా రైతులు ప్రత్యామ్నాయ పంటలైన శనగ, జొన్న, మినుము తదితర పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయాధికారి ఎస్.వెంకటసుబ్బారెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని భైరవరం రైతుసేవా కేంద్రంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు పంటల సాగుకు అనుకూలంగా ఉంటాయన్నారు. అనంతరం సాగులో ఉన్న పంటలను పరిశీలించి తెగుళ్ళ, వాటి నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సుష్మిత, వీపీఏ దినేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే భూ సమస్యలపై గ్రామసభ

సీతారామపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పండ్రంగిలో గత ప్రభుత్వంలో చేపట్టిన రీసర్వేలో వచ్చిన భూసమస్యలను పరిష్కరించడం కోసం బుధవారం తహసీల్దారు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. రైతులు ఇచ్చిన అర్జీలను పరిశీలించి సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసులు, కార్యదర్శి రామ్‌నాథరెడ్డి, వీఆర్వో మనోహర్, సర్వేయర్ సంగీత పాల్గొన్నారు.



డీఆర్ఎం దృష్టికి రైల్వే సమస్యలు

కావలి, నవంబరు 13: నియోజకవర్గంలోని రైల్వే సమస్యలను ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి బుధవారం విజయవాడలో రైల్వే డివిజనల్ మేనేజరు (డీఆర్ఎం) నరేంద్ర పాటిల్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందచేశారు. ఫ్లైఓ వర్, అండర్‌పాస్ వంతెనల ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయని తెలి పారు.



రైల్వే డీఆర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి

మారుతున్న పల్లె రూపురేఖలు

- అమలు అవుతున్న ఎన్నికల హామీలు
- గ్రామాల్లో సీసీ రోడ్ల పనులు ప్రారంభం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

వలేటివారిపాలెం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ పాలనలో పంచా యతీల అభివృద్ధికి నిధులు రాకపోవడంతో సర్పంచులు కూడా అప్పట్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల కాలంలోనే సిమెంటు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో 25సిమెంటు రోడ్డు పనులకు గానూ రూ.3కోట్లు మంజూరయ్యాయి. ప్రస్తుతం అంకభూపాలపురం, బడేవారిపాలెం, నలదలపూరు, కళ్లవళ్ల గ్రామాల్లో పనులు జరుగుతున్నాయి. మిగిలిన గ్రామాల్లో ప్రారంభం కానున్నాయి. సిమెంటు రోడ్ల పనులు చేస్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

● పనులు వేగంగా పూర్తి చేస్తాం

- శ్రీనివాసులు, పీఆర్ ఇన్‌చార్జి ఏఈఈ వలేటివారిపాలెం

మండలంలో సిమెంటు రోడ్ల నిర్మాణానికి ఉపాధిహామీ పథకంతో నిధులు మంజూర య్యాయి. ఇప్పటికే అంకభూపాలపురం, బడేవారిపాలెం, నలదలపూరు, కళవళ్ల గ్రామాల్లో ఈ సీసీ రోడ్ల పనులు జరుగుతున్నాయి. మిగిలిన గ్రామాల్లో పనులు ప్రారంభం కానున్నాయి.

● ఇబ్బందులు పడ్డాం

ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రా మాలకు నిధులు మంజూరు కాక పోవడంతో మౌలిక వసతులు క ల్పించలేదు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజు ల్లోనే సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారు. ప్రజలు ఈ పనులతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

- ప్రగడ శ్రీనివాసులు



అంకభూపాలపురంలో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు

● సీసీ రోడ్డు నిర్మిస్తున్నారు



కొన్నేళ్ల నుంచి మా వీధిలో సీసీ రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడేవాళ్లం. వానొస్తే మట్టిరోడ్డంతా బురదమయంగా మారేది. వానా కాలమంతా తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం. ప్రస్తుతం మా వీధిలో సిమెంటు రోడ్డు వేస్తున్నారు. మా కష్టాలు తీరుతాయి.

- పి.మోహన్‌కుమార్ అంకభూపాలపురం

● హామీలు నెరవేస్తున్నారు



టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే గ్రామాల్లో సీసీరోడ్లు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లను నెరవేర్చుతున్నారు. ఈ మేరకు రోడ్డు పనులు ప్రారంభించడం అభినం దనీయం.

- బక్కమంతులు మాల్యాద్రి

పదివేల ఎకరాలకు సాగునీరందిస్తాం

● వినయ్ కుమార్, ఇరిగేషన్ ఏఈ, సంగం సెక్షన్



సంగం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రారంభమైయ్యే రబీ సీజన్‌కు దువ్వూరు కాలువ, డీబీ చానల్ పరిధిలో సుమారు పది వేల ఐదు వందల ఎకరాలకు సాగునీరు సరఫరా చేస్తామని సంగం సెక్షన్ ఇరిగేషన్ ఏఈ వినయ్ కుమార్ తెలిపారు.

? ఐదేళ్లుగా పూడిక పనులు చేయలేదు.

! ఏడు కిల్లోమీటర్ల పొడవున్న దువ్వూరు కాలువ పూడిక పనులు పూర్తి చేసి నీటిని విడుదల చేశాం. డీబీ చానల్‌లో రెండు యంత్రాలతో పనులు చేపట్టాం. అవసరమైన కాలువల్లో మూడు రోజుల్లో పనులు చేస్తాం.

? ఇరిగేషన్ పనులకు ఎన్ని నిధులు మంజూరయ్యాయి.

! రూ.42లక్షల నిధులు మంజూరయ్యాయి. వీటితో మర్రిపాడు, చెన్నవరపాడు, తలుపూరుపాడు చెరువు కట్టల పటిష్ఠత, తూముల రిపేరు చేయిస్తాం.

భారీ వర్షంతో పొంగిన వాగులు, వంకలు



కావలి: వాగును తలపిస్తున్న తుమ్మలపెంట రోడ్డు



ఉదయగిరిలో రహదారులపై ప్రవహిస్తున్న నీరు

కావలి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో బుధవారం కురిసిన భారీ వర్షంతో పట్టణమంతా జలమయం అయ్యింది. ట్రంకురోడ్డు వాగును తలపిస్తూ నీరు పారటంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. స్థానిక ముసునూరు ఇందిరమ్మ కాలనీలోని కొందరు విట్స్ ఇంజి నీరింగ్ కళాశాల విద్యార్థులు సెమ్ పరీక్ష రాసేందుకు తల్లిదండ్రులు ట్రాక్టర్‌లో తీసుకువెళ్లారు. తుమ్మలపెంట రోడ్డుకు ఇరువైపులా ఉన్న వరవ కాలువలు ఆక్రమణలకు గురవడంతో రోడ్డువాగును తలపించింది. పక్కనే ఉన్న లేఅవుట్లు చెరువులను తలపించాయి. బాలక్రిష్ణారెడ్డినగర్, ముసునూరు ఇందిరమ్మ కాలనీ జలమయం అయ్యాయి.

పొంగి పారుతున్న వాగులు

బిట్రగుంట, నవంబరు 13: మండలంలో కురిసిన వర్షాలకు కాలువలు, వాగులు పొంగడంతో చెరువుల్లో జలకళ సంతరించుకుంది. 5వేల ఎకరాలకు సరిపడే 250 ఎకరాల్లో రైతులు నార్లు పోసి ఉన్నారని మండల వ్యవసాయ అధికారిని విజయలక్ష్మీ తెలిపారు. సాగునీరు సంమృద్ధిగా ఉండటంతో రైతులు విత్తనాలు చలేందుకు సిద్ధం అవుతున్నారు. మండలకేంద్రంలోని తిప్పకాలనీలోని ఇళ్లలోకి చేరిన వర్షపు నీటిని తొలగించేందుకు ఎంపీడీవో సుబ్రమణ్యం, ఏవో గోవిందరావులు యంత్రాల సహాయంతో నీటిని తొలగించారు. వారివెం టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు, కార్యదర్శి జహీర్, స్థానిక పార్టీ నేతలు మనోహర్, క్రాంతి, యు.రవి, ఎహిజ్కెల్, ఆవుల బాబు ఉన్నారు. అలాగు బోగోలు ఇన్‌చార్జి చిలకపాటి వెంకటేశ్వర్లు బోగోలు చెరువును పరిశీలించారు. అక్కరాజువారి కండ్రి చెరువు పల్లపు కలుజు పారుతుండం వలన బోగోలు చెరువుకు సమృద్ధిగా నీరు చేరే అవకాశం ఉందన్నారు.

36.2 మి.మీ వర్షపాతం నమోదు

ఉదయగిరి రూరల్, నవంబరు 13: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండలంలో బుధవారం మధ్యాహ్నం వరకు 36.2 మీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ వర్షంతో మురుగు కాలువలు పొంగి రహదారులపై నీరు ఉధృతంగా ప్రవహించడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ వర్షంతో ఆరుతడి పంటలకు మేలు చేకూరింది. పలుచోట్ల చేతి కందే దశలో ఉన్న వరి పం ట నేలకొరగడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

సంగంలో భారీ వర్షం

సంగం, నవంబరు 13: మండలంలో భారీ వర్షం కురిసింది. 8గంటలకు తుంపర్ల వర్షంతో ప్రారంభమై తరువాత ఒక్కసారిగా అరగంట పాటు భారీ వర్షం కురిసింది. దీంతో సంగంకొండ మీద నుంచి వర్షపునీరు కిందకు ప్రవహించి రాళ్ల చెలిక కాలనీ మీదుగా రోడ్డు మీదకు ప్రవహించడంతో వీధులన్నీ జలమయం అయ్యాయి.

వరికుంటపాడులో..

వరికుంటపాడు: అల్పపీడన ప్రభావంతో మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు వర్షం కురిసింది. వర్షంతోపాటు చలిగాలులు వీయడంతో పనులపై బయటకు వచ్చేందుకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వీధులు, రహదారులపై వర్షపు నీరు ప్రవహించింది.

అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు

సంగం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): దువ్వూరు సమీపంలోని రిలయన్స్ పెట్రోలు బంకు సమీపంలో కర్నూలు నుంచి నెల్లూరుకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు బుధవారం తెల్లవారుజామున అదుపుతప్పి రోడ్డు పక్కకు ఒరిగిపోయింది. ఈ సమయంలో బస్సులో 18మంది ప్రయాణికులు ఉన్నారు. డ్రైవర్ నిద్రమత్తులో ఉండగా అదుపుతప్పినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ సమయంలో ఎదురుగా ఎలాంటి వాహనాలు రాకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న సీఐ సంఘటన స్థలానికి వెళ్లి ఎక్స్‌కవేటర్‌తో బస్సును రోడ్డు మీదకు లాగారు. ప్రయాణికులను వేరే బస్సులో ఎక్కించి పంపించారు.

సాగునీటి సంఘం ఎన్నికను నిలిపివేయాలి

జలదంకి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): తిమ్మసముద్రం చెరువు సాగునీటి సంఘం ఎన్నికను నిలుపదల చేయాలని మాజీ వైస్‌ఎంపీపీ తల్లపనేని మధుసూదనరావు నేతృత్వంలో రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు బుధవారం సాయంత్రం స్థానిక తహసీల్దారు కార్యాలయంకు వచ్చారు. అక్కడ తహసీల్దారు లేకపోవడంతో విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రీసర్వే పేరుతో తప్పులుతడకగా భూ రికార్డులు సృష్టించారని వీటితో సాగునీటి సంఘాల ఎన్నికలకు ఆయకట్టుదారుల జాబితాతయారు చేయడం తగదన్నారు. భూరికార్డులు సరిచేసి ఎన్నిక జరపాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు కంచర్ల వినోద్‌నాయుడు, నాయకులు దివి లోకేష్‌నాయుడు, కూరపాటి మాలకొండయ్యనాయుడు, మాల్యాద్రి పాల్గొన్నారు.

మాలల మహాగర్జన సభ వాల్‌పోస్టర్ విడుదల

కందుకూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా కందుకూరులోని మెర్సీ స్కూల్ ఆవరణలో ఈ నెల 17న సాయంత్రం మాలల మహాగర్జనసభ నిర్వహిస్తున్నట్లు మాల ఉద్యోగుల సంఘం నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రమేష్ తెలి పారు. ఈ మహాగర్జనలో మాల మహానాడు నాయకులు చిటితోటి శ్రీరాములు, జూపూడి ప్రభాకరరావు, తెలంగాణ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీదివ్య, మాజీ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య వక్తలుగా పాల్గొంటారన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక అంబేద్కర్ విగ్రహం సెంటర్‌లో గర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీహెచ్ మాలకొండయ్య, టీవీ, వలేటి మాలకొండయ్య, రామారావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా ముళ్లకంప

- పాత కక్షల నేపథ్యంలో ఘటన
- పోలీసులకు ఫిర్యాదు

లింగసముద్రం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): వీఆర్ కోట పంచాయతీ బ్రాహ్మణపల్లిలో బుధవారం ఓ వ్యక్తి ఇంటి వద్ద ఉన్న ప్రభుత్వ అంతర్గత మట్టి రోడ్డుకు అడ్డుగా ఇరువురు వ్యక్తులు ముళ్లకంప వేశారు. పాత కక్షల నేపథ్యంలో ఈ సం ఘటన చోటు చేసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి చెందిన మాదినేని నర్సయ్య ఇంటి ఎదురుగా ఉన్న ఈ రోడ్డుకు అదే గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులు నర్సయ్య, ఆయన కుటుంబ సభ్యులు ఇంటిలోకి వెళ్లే వీలు లేకుండా ముళ్లకంప వేశారు. దీంతో బాధితుడు లింగసముద్రంలో ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ మహబూబ్ సుభాని ఆదేశాల మేరకు పోలీసులు గ్రామానికి వెళ్లి ముళ్లకంపను తొలగింపజేశారు.



విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడాలి

● సబ్‌స్టేషన్ వద్ద రైతుల ధర్నా



విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న రైతులు

వింజమూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం నష్టపోతున్నా మని, ఇకనైనా వారి నిర్లక్ష్యం వీడాలని లెక్కలవారిపాలెం, ఊటుకూరు గ్రా మాల రైతులు కోరారు. ఈ మేరకు బుధవారం వింజమూరు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 7గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుంటే నిత్యం కరెంటు కోతలతో రైతులు ఇబ్బందిపడుతున్నారని వాపోయారు. ఈ ప్రాంతానికి లైన్‌మన్ లేకపోవడం, ట్రాన్స్‌ఫార్మర్‌లు మరమ్మతులకి గురైనప్పుడు సకాలంలో విద్యుత్ అధికారులు స్పందించకపోవడంతో పంటలు ఎండుతున్నాయన్నారు. ఎక్కువగా వరి, మొక్కజొన్న తమలపాకు సాగు చేస్తున్నామని, విద్యుత్ సరఫరా సరిగాలేక చాలా పంట నష్టం జరిగే అవకాశం ఉంటుందని వాపోయారు. అధికారుల నిర్లక్ష్యంతోనే విద్యుత్ సరఫరా సరిగా ఉండడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్లకు కనెక్షన్లు ఎక్కువ కావడంతో తరచూ మరమ్మతులకు గురికావడంతో తీవ్ర నష్టాలను చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రైతాంగానికి మేలు జరిగేలా మినీ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

గుంతలమయంగా ఆర్‌అండ్‌బీ రోడ్డు



లింగసముద్రం: కల్యాణమండపం సమీపంలో వర్షాలకు దెబ్బతిన్న ఆర్‌అండ్‌బీ రోడ్డు

లింగసముద్రం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఇటీవల కాలంలో కురుస్తున్న వర్షాలకు మండలంలోని గ్రామాలలోని ఆర్‌అండ్‌బీ రోడ్డు, పంచాయతీరాజ్ రోడ్లు దెబ్బతిన్నాయి. గతంలో గుంతలు పడి అధ్వానంగా ఉన్న ఈ రోడ్లు గతంలోనూ, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఆ గుంతలు కాస్తా పెద్దవై ప్రయాణానికి నరకప్రాయంగా మారాయి. వెంగళాపురం నుంచి లింగసముద్రం మీదుగా రాళ్లపాడు ప్రాజెక్టు వరకు ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్డు, అలాగే వీఆర్ కోట నుండి చీమలపెంట మీదుగా ఉన్న తాతా హోటల్ వరకు, అక్కడి నుండి మొగిలిచెర్ల వరకు ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్డు, అన్నెబోయిన పల్లి-అంగి రేకులపాడు వరకు, తిమ్మారెడ్డిపాలెం-శింగరపాలెం వరకు, తిమ్మారెడ్డిపాలెం- మాలకొం డరాయునిపాలెం వరకు, విశ్వనాథపురం - వీఆర్.కోట వరకు ఉన్న పంచాయతీరాజ్ రోడ్డు గుంతలువడి దారుణంగా దెబ్బతిన్నాయి. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

పట్టణ సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి



సీపీఎం పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

కందుకూరు, నవంబరు 13(ఆంధ్ర జ్యోతి): పట్టణ అభివృద్ధికి తగినచర్య లు తీసుకోవాలని సీపీఎం మహాసభ లో సభ్యులు తీర్మానం చేశారు. బుధ వారం స్థానిక పార్టీ కార్యాల యంలో డి.రామమూర్తి, ఎం.మల్లికార్జున అధ్య క్షతన సీపీఎం పట్టణ 11వ మహా సభలు నిర్వహించారు. ఈ సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య పా ర్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడారు. 35ఏళ్ల కిందట కందుకూరు మున్సిపాలిటీ ఏర్పడినా తగురీతిలో అభివృద్ధికి నోచుకోలేదని వాపోయారు. పట్ట ణంలో ట్రాఫిక్‌సమస్య నివారణకు ఉత్తరంగా బైపాస్‌రోడ్డు, మినీ స్టేడియం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మా ణం చేపట్టాలని ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానాలు ఆమోదించారు. పట్టణ నడిబొడ్డున ఉన్న గు ణ్ణంకట్ట కుంటను ప్రక్షాళన చేయాలని, కందుకూరు ఏరియా వైద్యశాల పూర్తిస్థాయిలో ప్రజలకు ఉప యోగపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. కందుకూరులో ఆటోనగర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. కా ర్యక్రమంలో జిల్లా సీపీఎం కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు అజయ్‌కుమార్, ముప్పరాజు కోటయ్య, జీ. వెంకటేశ్వర్లు, జీవీబీ కుమార్, ఎస్ఏ గౌస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా పట్టణ కమిటీ కార్యదర్శిగా ఎస్ఏ గౌస్‌తో పాటు 13మంది నూతన కమిటీసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

డ్రైనేజీలను నిర్మించండి

కావలిటౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను సరిచేసి కొత్త నిర్మాణాలను చేపట్టాలని సీపీఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచులయ్య తెలిపారు. సీపీఎం ప్రజాపోరులో భాగంగా బుధవారం ఆయన ఒంగోలు బస్టాండ్ కూడలిలో పార్టీ నేతలతో పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు. సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కార మార్గాలపై ప్రజలతో చర్చించారు. ఆయన వెంట నేతలు కృష్ణయ్య చెన్నయ్య, మస్తాన్ పాల్గొన్నారు.

పీఎం ఫసల్ భీమా యోజనకు ప్రీమియం చెల్లించండి

లింగసముద్రం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద రైతులు ప్రీమియం చెల్లించాలని మండల వ్యవసాయ అధికారి అబ్రహంలింకన్ తెలిపారు. బుధవారం వీఆర్. కోట, అన్నెబోయినపల్లిలోని రైతుసేవా కేంద్రాలలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడారు. ఎకరా వరి పైరుకు రూ.168/-లు, మినుముకు రూ.38/లు, శనగ పైరుకు రూ.56/-లు, పెసరకు రూ.36/-లు, వేరుశనగకు రూ.60/లు చెల్లించాలన్నారు. పశుగణను ప్రతిరైతు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి డా.రూఫీ సూచించారు. కార్యక్రమంలో వీఏఏలు నజీర్, అహమ్మద్, మార్కెటింగ్ సహాయకులు వినయ్ పాల్గొన్నారు.

సమగ్ర యాజమాన్యంతో అధిక దిగుబడులు

ఆత్మకూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): వరి సాగులో సమగ్ర ఎరువుల యాజమాన్యంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఆత్మకూరు వ్యవసాయ సహాయ ఉపసంచాలకులు దేవసేనమ్మ తెలిపారు. అప్పారావుపాళెం, బట్టేపాడులో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొ న్నారు. ప్రస్తుత రబీసీజన్‌కు అనువైన వరి రకాలు, విత్తనశుద్ధి, నారుమడుల పెంపకం, ఎరువుల యాజమాన్యం తదితర అంశాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసా యశాఖాధికారి కిషోర్‌బాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు అర్చన, ఏ ఝాన్సీరాణి, వీహెచ్ఏ రఫీ పాల్గొన్నారు.

'వెలుగొండ'కు అరకొర నిధుల కేటాయింపుపై ఆందోళన

ఉదయగిరి రూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మెట్ట జిల్లాల వరప్రసాది అయిన వెలుగొండ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో అరకొర నిధులు కేటాయించడంపై బుధవారం ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ సెంటర్‌లో సీపీఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు, కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు వెంకటయ్య మాట్లాడుతూ మూడు జిల్లాల్లో లక్షల ఎకరాలకు సాగునీరు, తాగునీటి కష్టాలు తీర్చే వెలుగొండ ప్రాజెక్టుకు రూ.5 వేల కోట్లు అవసరం కాగా బడ్జెట్‌లో కేవలం రూ.394 కోట్లు కేటాయించడం దారుణమన్నారు. వెలుగొండ ప్రాజెక్టులో అంతర్భాగమైన పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పనులు నిలిచిపోగా, సీతారాంసాగర్ ప్రాజెక్టు శిలాఫలకానికే పరిమితమైందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు పచ్చడి మెతుకులు కూడా కరువయ్యాయన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. విద్యుత్ ట్రూఆఫ్ చార్జీలను ప్రభుత్వమే భరించడంతోపాటు ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సీపీఎం, రైతు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య, రైతులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ఉదయగిరిలో ఆందోళన చేస్తున్న సీపీఎం, రైతు సంఘం నాయకులు, కార్మికులు

నేడు ప్రజాప్రతినిధులకు శిక్షణ

సీతారామపురం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు ఈనెల 14న స్థానిక మండల కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2025-26 కార్యక్రమంపై శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భాస్కర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

వింజమూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి జ్యోతికొండయ్య తెలిపారు. 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న క్విజ్ పోటీలు, 17న కవి సమ్మేళనం, 18న క్రీడా పోటీలు, 19, 20 టాలెంట్ టెస్ట్ ఉంటుందన్నారు.


దామరమడుగులోని జగనన్న లేఅవుట్లో అరకొర నిర్మాణాలతో వెక్కిరిస్తున్న ఇళ్లు


పేదల ఇళ్లు పూర్తయ్యేనా?

● ముందుకురాని కాంట్రాక్టర్లు ● అయోమయంలో లబ్ధిదారులు
● జగన్ పాపం.. జనాలకు శాపం

బుచ్చిరెడ్డిపాళెం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పేదల సొంతింటి కల నెరవేరడం లేదు. అరాకొర గత ప్రభుత్వంలో అట్టహాసంగా వేసి అవినీతికి కేరాఫ్‌గా మిగిలిన జగనన్న లేఅవుట్లలోని ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఆగిపోయి దిష్టిబొమ్మల్లా వెక్కిరిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ఇళ్ల నిర్మాణానికి ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు ముందుకు రాక కొందరు, రాలేక కొందరు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో వచ్చే మార్చి నాటికి ఈ ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయం అమలు జరిగేనా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో లబ్ధిదారులు ఉన్న ఇల్లు కోల్పోయి, ప్రభుత్వ ఇళ్లు పూర్తికాక రెంటికీ చెడ్డ రేవడిలా మారారు. ప్రభుత్వం ఇచ్చే సుమారు రూ.1.80 లక్షలతో పాటు పొదుపు సంఘం నుంచి మరో రూ.35 వేలతో ఇల్లు నిర్మించాలని నిర్ణయించిన ప్రభుత్వం ఆ బాధ్యతను కాంట్రాక్టర్లకు అప్పగించింది. దీంతో నిర్మాణాలకు పూనుకున్న పలువురు కాంట్రాక్టర్లు ఆ తరహాలో కొన్ని ఇళ్లు కొంతమేరకు నిర్మించారు. ఈ దశలో ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో బిల్లులు రాకపోవడం, కొందరు పొదుపు రుణాలు తీసుకుని కాంట్రాక్టరకు ఇచ్చినా, కొందరు ఆర్థిక ఇబ్బందులతో ఇవ్వకలేకపోవడంతో ఆ ఇళ్ల నిర్మాణాలకు కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. అయితే తొలిసారి హౌసింగ్ అధికారుల ద్వారా వైసీపీ సర్కార్ చేసిన ఒప్పందం ప్రకారం రూ.1.80 లక్షలతో శ్లాబు వరకు, పొదుపురుణం రూ.35వేలతో తలుపులు పెట్టగలం తప్ప ఫినిషింగ్ చేయడం సాధ్యం కాదని ఓ హౌసింగ్ అధికారి తెలిపారు. కాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్ష ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈక్రమంలో కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో అక్రమాలపై విజిలెన్స్ అధికారులను రంగంలోకి దించింది. హౌసింగ్ కార్పొరేషన్ ఆన్‌లైన్ వివరాల మేరకు మండలంలో 1500 ఇళ్లపై విచారణ చేపట్టింది. ఇళ్ల నిర్మాణాలలో అప్పటి సీఎం జగన్ ప్రభుత్వ ఇచ్చిన నిబంధనలు ఇంజినీర్లు, సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు శాపమైంది. విజిలెన్స్ విచారణలో ఆయా అధికారులకు రూ.10వేలు నుంచి రూ.40లక్షలకు పైగా రికవరీకి దారితీసింది. దీంతో ఇప్పుడు నిర్మాణాలు చేపట్టాలంటే రాతపూర్వకంగా హౌసింగ్ కార్పొరేషన్ ఆదేశాలిస్తేనే నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు వస్తామని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మొండికేసినట్టు తెలుస్తోంది. దీంతో కాంట్రాక్టర్లు ముందుకు పోలేక, వెనక్కి రాలేక ఉన్నారు. ఈ క్రమంలో బుచ్చి నగర పంచాయతీతోపాటు మండలంలో 2,700 ఇళ్లు మంజూరు కాగా 1,300 ఇళ్లు నిర్మాణాలు పూర్తయ్యాయి. వివిధ దశల్లో 1,400 ఇళ్లు ఉన్నట్టు హౌసింగ్ అధికారులు తెలిపారు.


బుచ్చిపట్టణంలోని జగనన్న లేఔట్-1లో వివిధ దశల్లో ఆగిన ఇళ్ల నిర్మాణాలు

రేపటి నుంచి స్వర్ణలింగేశ్వరుడి మహా కుంభాభిషేక మహోత్సవం



నెల్లూరు (సాంస్కృతికం), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని స్వర్ణాల చెరువు గణేష్ ఘాట్ వద్ద ఉన్న పురాతన స్వర్ణలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం నుంచి మహా కుంభాభిషేక మహోత్సవం జరగనుంది. ఈ ఆలయాన్ని ఇమ్మడి వెంకటరావు, దీపా వెంకట్ సహకారంతో పునర్నిర్మించారు. 15, 16 17తేదీల్లో కుంభాభిషేక మహోత్సవం నిర్వహిస్తున్నట్లు బీజేపీ నాయకుడు సురేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరివార దేవతా విగ్రహ ప్రతిష్ఠాపన జరుగుతుందని తెలిపారు. 17వతేదీ ఉదయం శృంగేరి శారదాపీఠం ఉత్తరాధికారి విధుశేఖరభారతి మహాస్వామి, తుని తపోవనం పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామి చేతుల మీదుగా ప్రతిష్ఠ, మహాకుంభాభిషేకం జరుగుతాయన్నారు. భక్తులంద రూ పాల్గొనాలని కోరారు.

లక్ష్మీనారాయణులకు అభిషేకాలు, తులసీ అర్చన



నెల్లూరు (సాంస్కృతికం), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : క్షీరాబ్ది ద్వాదశి పర్వ దినం సందర్భంగా నగరంలోని మహాత్మాగాంధీ నగర్ కృష్ణమందిరంలో బుధవారం ఉదయం లక్ష్మీనారాయణులకు పంచామృత, సుగంధ ద్రవ్యాలతో తిరుమంజనం జరిగింది. అనంతరం విశేష పుష్పాలు, తులసీ దళాలతో సహస్ర నామార్చన, భక్తులకు అన్నదానం జరిగాయి.

పగటి వెలుగులతో బిల్లుల భారం



విద్యుత్‌ను దుబారా చేయవద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెత్తీనోరూ బాదుకుంటున్నాయి. గ్రామాల్లో రాత్రిళ్లు వీధి దీపాలు వెలిగించడం ఎంత ముఖ్యమో.. వాటిని పగలు ఆపేయడం అంతే ముఖ్యం. అలా చేస్తేనే పంచాయతీలకు కరెంటు బిల్లుల బకాయిలు తగ్గి విద్యుత్ ఆదా అవుతోంది. అయితే మనుబోలు పంచాయతీలో వీధి దీపాలు పట్టపగలు వెలుగుతూనే ఉంటాయి. నియంత్రికలు ఏర్పాటు చేసినా ప్రయోజనం లేదు. వీధి దీపాలు ఎప్పుడూ వెలుగుతుండడంతో లక్షల్లో విద్యుత్ బిల్లుల భారం పంచాయతీపై పడుతోంది.

- మనుబోలు(ఆంధ్రజ్యోతి)

నేటి నుంచి సహకార వారోత్సవాలు

నెల్లూరు(హరనాథపురం) నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : సహకార వారోత్సవాలు జిల్లాలో గురువారం నుంచి ఈనెల 20వ తేదీ వరకు జరగనున్నాయి. తొలిరోజు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో జరుగుతాయి. సహకారోద్యమాన్ని పటిష్టపరచటం అనే అంశంపై సమావేశం ఉంటుంది. శుక్రవారం నెల్లూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో సహకార సంఘాల్లో నూతన ఆవిష్కరణలు, సాంకేతికత, సుపరిపాలన అనే అంశంపై సభ జరుగుతుంది. శనివారం డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో పొదుపు సంఘాలకు సంబంధించి సహకార సంఘాల పాత్ర అనే అంశమై జిల్లా స్థాయి సమావేశం ఉంటుంది. ఈనెల 17న ఇందుకూరుపేట సహకార వ్యవసాయ పరిపతి సంఘం, 18న గుండ్లపాళెం పీఏసీఎస్, 19న బుచ్చిలోని వవ్వేరు సహకార పరపతి సంఘంలో సమావేశాలు జరుగుతాయి. ఈనెల 20న జిల్లా సహకార శాఖాధికారి కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో సహకార సంఘాలు అనే అంశంపై సహకార సదస్సు ఉంటుంది. వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని జిల్లా సహకారశాఖాధికారి గురప్ప పేర్కొన్నారు.

ఘనంగా చెకుముకి అవార్డు ప్రదానోత్సవం

నెల్లూరు (సాంస్కృతికం), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బాలల దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం చాచా నెహ్రూ చెకుముకి అవార్డు ప్రదానోత్సవం జరిగింది. పినాకినీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, డాక్టర్ కొండూరు హరినారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. 20 మందికి పురస్కారాలు ప్రదానం చేశారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కరోనా ఆయుర్వేద వైద్యుడు బొనిగి ఆనందయ్య, డాక్టర్ కొండూరు హరి నారాయణరెడ్డి, కే మురళీ మోహన్‌రాజు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

బీదతో ఆర్టీసీ కడప చైర్మన్ భేటీ

నెల్లూరు (వైద్యం), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి బీద రవిచంద్రను ఆర్టీసీ కడప జోనల్ చైర్మన్ బోయ నాగరాజు బుధవారం విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు యాదవ్, నూకాలమ్మ వరప్రసాద్, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలకు ఆర్థిక సాయం

కోవూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఉద్యానవన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని ఉద్యానవన అధికారిణి ప్రసూన తెలిపారు. పాటూరు, పోతిరెడ్డిపాళెం గ్రామాల్లో ఆమె బుధవారం పర్యటించారు. ఆమె మాట్లాడుతూ మామిడి, సపోట, కొబ్బరి పంట ఉత్పత్తులు నిల్వ చేసుకునేందుకు వీలుగా ప్యాక్‌హౌస్‌లు (పాకలు) నిర్మించుకుంటే రైతులకు రూ.2లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు వివరించారు. వ్యవసాయాధికారిణి ఇందిరావతి మాట్లాడుతూ జీవన ఎరువులు, జీవ శిలీంద్రనాశనులను 50శాతం సబ్సిడీతో రైతులకు విక్రయిస్తున్నట్లు వివరించారు.

16న 'డీకేడబ్ల్యూ'లో ఉద్యోగ మేళా

నెల్లూరు(విద్య), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని డీకే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 16వతేదీన ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డీ గిరి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థినులతో పాటు 2023-24లో డిగ్రీ పూర్తయిన విద్యార్థినులు ఈ మేళాలో పాల్గొనవచ్చన్నారు. శ్రీసిటీలోని పలు కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని, పూర్తి వివరాలకు ఫోన్ 9030665477 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పెంచలస్వామికి అష్టోత్తర శత కలశాభిషేకం

రాపూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): క్షీరాబ్ధి కైశిక (చిలుకి) ద్వాదశి సందర్భంగా పెంచలకోన క్షేత్రంలోని నందనవనంలో బుధవారం అష్టోత్తర శత కలశాభిషేకం, సాలగ్రామ ధాత్రి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు వనభోజనాలు చేపట్టారు. సాయంత్రం 6గంటలకు ప్రధానార్చకులు, వేదపండితులు మంత్రోచ్ఛరణలతో మధ్య బంగారు గరుడ వాహనసేవ నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు అన్నదానం

తోటపల్లిగూడూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలం లోని కోడూరు పంచాయతీ రవీంద్రనగర్‌లో గిరిజనులకు బుధవారం కల్పవృక్ష చారిటబుల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్, జనసేన పార్టీ మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణిభవానీ నాయుడు సహకారంతో 60 మంది గిరిజనులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సర్వేపల్లి సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్‌నాయుడు, నాయకులు శ్రీహరి, పామంజి శ్రావణ్, మల్లికార్జున్, శేఖర్, ఏడుకొండలు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

● అసెంబ్లీలో కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి


అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

నెల్లూరు(హరనాథపురం), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కోవూరు నియోజకవర్గంలోని గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి బుధవారం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. నియోజక వర్గంలో యానాదులు, చల్లా యానాదులు అధిక సంఖ్యలో ఉన్నారని, 100 కుపైగా గిరిజన కాలనీలు ఉన్నాయని చెప్పారు. వీరంతా దివంగత ఎన్టీ రామారావు కట్టించిన ఇళ్లలో నివసిస్తున్నారని, వాటిలో ఆరు వేల ఇళ్లు శిథిలా వస్థకు చేరాయని వివరించారు. ఈ క్రమంలో నూతన ఇళ్లను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. మండలానికి ఒక ఏకలవ్య మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు రాష్ట్ర గిరిజనశాఖామంత్రి గుమ్మడి సంధ్యారాణి సమాధానమిస్తూ ఏకలవ్య పాఠశాలలను ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. గిరిజనుల అభివృద్ధికి బడ్జెట్‌లో రూ.7500 కోట్లు కేటాయించామని తెలిపారు.

బడ్జెట్‌లో గిరిజనులకు పెద్ద పీట

రాష్ట్ర బడ్జెట్‌లో గిరిజనులకు ప్రభుత్వం పెద్ద పీట వేసిందని గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పాలకీర్తి రవి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మునుపెన్నడూ లేని విధంగా చంద్రబాబు నాయుడు గిరిజనులకు రూ.7557 కోట్లు బడ్జెట్‌లో కేటాయించటం గిరిజనుల బతుకుల్లో వెలుగులు నింపడమే నన్నారు. గిరిజనులు చంద్రబాబుకు రుణపడి ఉంటారని తెలిపారు.

ఎమ్మెల్యేకి ధన్యవాదాలు

విడవలూరు(ఆంధ్రజ్యోతి): గిరిజనుల సమస్యలను శాసనసభలో ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోయిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి జాతీయ గిరిజన ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరగిరి దయాకర్ ధన్యవాదాలు తెలిపారు. ఊటుకూరులో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు కోవూరు శేషయ్య, ఆడిపూడి రమణయ్య, చెండెటి శీనయ్య, చెంచయ్య, చిన్నబ్బాయి పాల్గొన్నారు.

రోడ్ల శుభ్రతలో 'జటాయి' కీలకం

● నగర కమిషనర్ సూర్యతేజ


జటాయి వాహన పనితీరును పరిశీలిస్తున్న కమిషనర్ సూర్యతేజ

నెల్లూరు(సిటీ), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నగరంలోని రోడ్లను శుభ్రం చేయడంలో జటాయి వాహన పాత్ర కీలకమని కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ అన్నారు. బుధవారం నగరంలోని వీఆర్ పీజీ కళాశాల, వైఎంసీఏ మైదానంలోని వ్యర్థాలను జటాయి ద్వారా శుభ్రం చేసే ప్రక్రియను ఆయన పరిశీలించారు. కార్పొరేషన్‌కు నూతన వాహనాలను కొనుగోలు చేసే ప్రక్రియ త్వరలో జరగబోతోందన్నారు. జటాయి వాహన పని తీరు ఆశజనకంగా ఉంటే తదుపరి కార్యాచరణ ఉంటుందని తెలిపారు. పారిశుధ్యంలో యంత్రాల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు.

మొండి బకాయిదారులెవరు?

నగరంలో పన్నులు కట్టని మొండి బకాయిదారులెవరు? అని కమిషనర్ సూర్యతేజ ఆరా తీశారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా మినీ బైపాస్‌లోని కమర్షియల్ కాంప్లెక్స్‌ల వద్దకు రెవెన్యూ బృందాలతో వెళ్లిన ఆయన అక్కడ పన్నులు కట్టకుండా ఉన్నవారిని పిలిచి ప్రశ్నించారు. పన్నులు సకాలంలో చెల్లిస్తేనే నగరాన్ని అభివృద్ధి చేయగలమని చెప్పారు. మొండి బకాయిదారులకు తుది నోటీసులు జారీ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని కమర్షియల్ భవనాలు నిర్మించుకున్నారేమోనన్న అనుమానంతో పలు వ్యాపార సంస్థల పత్రాలను తనిఖీ చేశారు. అనంతరం నుడా ద్వారా నిర్మించిన ఎన్టీఆర్ పార్కును సందర్శించి పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ముఖ్యమంత్రిని కలిసిన సురేష్‌రెడ్డి


ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం ఇస్తున్న సురేష్‌రెడ్డి, పక్కన కామినేని, సుజన తదితరులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్‌గా నియమితులైన బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి బుధవారం విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విజయవాడ ఎమ్మెల్యే, కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరిని, రాష్ట్ర మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజును కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

పవన్ కల్యాణ్‌కు సుజయ్ కృతజ్ఞతలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు బుధవారం విజయవాడలో ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా తనను నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర మైనార్టీ శాఖామంత్రిని కలిసిన టీడీపీ, జనసేన నేతలు

పొదలకూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, రాష్ట్ర ఎమ్మెల్సీ షరీఫ్‌లను తిరుపతి పార్లమెంటు మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ షేక్.జమీర్ బాషా, మండల మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ షేక్.ఖాదర్ బాషా, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొబ్బేపల్లి సురేష్‌నాయుడు బుధవారం అమరావతిలోని సచివాలయంలో కలిశారు. పార్లమెంటు నియోజకవర్గంలోని మైనారిటీల సమస్యలు, అభివృద్ధిపై చర్చించారు. వీలైనంత త్వరగా ఈ సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి మామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు షేక్.జహీర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.


రాష్ట్ర మంత్రితో టీడీపీ మైనార్టీ నేతలు

వరికి బీమా చేయించుకోండి

● ఎకరానికి పరిహారం రూ.42 వేలు
● డీఏవో సత్యవాణి

నెల్లూరు రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రబీ వ్యవసాయ సీజన్‌కు సన్నద్ధమవుతున్న రైతులు పొలాలకు బీమా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి సూచించారు. బుధవారం నెల్లూరు రూరల్ మండలం దొంతాలిలో రైతులతో కలిసి పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ యోజన బీమా పథకం కింద ప్రతీ రైతు ఎకరా పొలానికి రూ.168 ప్రీమియం చెల్లిస్తే విపత్తు సమయంలో ఎకరానికి రూ.42 వేలు పరిహారం అందుతుందని వివరించారు. బ్యాంకుల్లో రుణాలు పొందే రైతులు అక్కడే బీమా ప్రీమియం మొత్తాన్ని చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు. నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సిఫార్సు చేసిన మోతాదులోనే ఎరువులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీలు నర్సోజీ, ఎన్ శ్రీనివాసులు, ఏవో నాగమోహన్ పాల్గొన్నారు.

నిమ్మ సాగుపై అవగాహన

సైదాపురం(ఆంధ్రజ్యోతి): మండలంలోని చాగణంలో మండల వ్యవసాయశాఖాధికారి హైమావతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఉద్యానశాఖ సిబ్బంది నిమ్మ సాగులో నల్లి, తామరపురుగుల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం రాయితీలను సద్వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ చేసుకోవాలి

తోటపల్లిగూడూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): బ్యాంకు ఖాతాకి ఆధార్ నెంబరు లింక్ చేసుకోవాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని ఇస్కపాలెంలో బుధవారం రీడింగ్ రూం వద్ద ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాంక్ అకౌంట్స్ క్యాంప్‌ని ఆయన సందర్శించి మాట్లాడుతూ మండలంలో 18 ఏళ్లు పైబడిన 7500 మందికి బ్యాంక్ ఖాతాలు ఎన్‌పీసీఐతో అనుసంధానం కాలేదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న, చేయబోయే పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా, సులువుగా అందుకోవాలంటే ఎన్‌పీసీఐతో లింక్ అయిన బ్యాంక్ అకౌంట్ తప్పనిసరి అని తెలిపారు. అంతేకాక పోస్టల్ బ్యాంక్ అకౌంట్ ఓపెన్‌తో సులభమైన పద్ధతులు చేసుకోవచ్చని ప్రజల సౌలభ్యం కోసం పోస్టల్ శాఖ వారితో సంప్రదించి సచివాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయంలో క్యాంప్‌లు నిర్వహిస్తారన్నారు. అకౌంట్ చేయించుకునే వారు రూ.200, ఆధార్‌కార్డు, ఫోన్ నెంబరు తీసుకెళ్లాలని తెలిపారు.

ఎస్ఈఐఎల్ ఎనర్జీకి ఏడు 5ఎస్ అవార్డులు


తిరుపతిలో అవార్డు అందుకున్న ఎస్ఈఐఎల్ కంపెనీ యాజమాన్యం


తోటపల్లిగూడూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): భారతదేశంలో అతి పెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారుల(ఐపీపీ)లో ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ తిరుపతిలో బుధవారం క్వాలిటీ సర్కిల్‌లపై క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా (క్యూసీఎఫ్ఐ) నిర్వహించిన 10వ కన్వెన్షన్‌లో ఏడు 5ఎస్ అవార్డులను గెలుచుకున్నట్లు కంపెనీ సీఈవో రాఘవత్రివేది తెలిపారు. ఇందులో ఉత్తమ కైజెన్‌లకు 4గోల్డ్ అవార్డులు, సస్టనెన్స్ ఆర్గనైజేషన్, బెస్ట్ ఫెసిలిటేటర్, బెస్ట్ ప్రెజెంటేషన్‌కు ఒక్కో అవార్డు లభించాయన్నారు. సీఈవోతో కలిసి హెచ్ఆర్ హెడ్ సీహెచ్‌డీ శంకర్‌ప్రసాద్, వెంకటేశన్, సేతునాథన్, హెడ్-సేఫ్టీ (ప్రాజెక్టు-2) టీవీ శ్రీనివాస్, హెడ్- ఆపరేషన్స్ (ప్రాజెక్ట్-1) బృందం సభ్యులతో కలిసి అవార్డులు అందుకున్నారు. అనంతరం సీఈవో మాట్లాడుతూ నాణ్యత, శ్రేష్టతపై కంపెనీ ఈ అవార్డులను అందుకోవడం సంతోషకరమన్నారు. కార్యాచరణ శ్రేష్టతను సాధించడంలో అవిశ్రాంత కృషి, అంకితభావానికి అభినందించారు.

భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభ

పొదలకూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రీ సర్వేలో తలెత్తిన భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడతామని డిప్యూటీ తహసీల్దారు సురేఖ అన్నారు. మండలంలోని పులికల్లు గ్రామంలో బుధవారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా 60 ఫిర్యాదులు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా గ్రామంలోని 40 మంది గిరిజనులకు 2 ఏళ్ల కిందట ఇయ్యిన అసైన్‌మెంట్ భూమికి హద్దులు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జగదీష్, వీఆర్‌వోలు సురేష్, టీడీపీ తిరుపతి పార్లమెంటు తెలుగు రైతు ఉపాధ్యక్షుడు పులిపాటి వెంకటరత్నం నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● బుచ్చిరెడ్డిపాళెం(ఆంధ్రజ్యోతి): మండలంలోని మినగల్లులో రీసర్వేలో వచ్చిన భూసమస్యలపై బుధవారం తహసీల్దారు అంబటి వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్ గ్రామసభ నిర్వహించి రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. త్వరలో సర్వే నిర్వహించి సమస్యలు పరిష్కారం చేస్తామని తహసీల్దారు రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచు బొర్రు పూజిత, బొర్రు రాము, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం


రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సుధాకర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పొదలకూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పొదలకూరు బాలుర ఉన్నత పాఠశాలలో భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఏవీ.సుధాకర్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికై ఈనెల 11వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ల చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. దీంతో ఆయనను బుధవారం సహచర ఉపాధ్యాయులు, పట్టణానికి చెందిన పలువురు ఘనంగా సన్మానించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు బోగోలు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ధనలక్ష్మి, వైస్ చైర్మన్ హసీనా, విద్యా కమిటీ సభ్యులు, పెంచలఅయ్యాన్, పూర్వ విద్యార్థులు, పెన్ననర్ల అసోసియేషన్ తరపున మస్తానయ్య గ్రామస్తులు వెంకటరమణయ్య, ప్రసాద్, హరికృష్ణ, సుధాకర్‌ను సన్మానించారు. అలాగే పొదలకూరు బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ రాజేష్, సిబ్బంది మల్లికార్జున పాఠశాలకు విచ్చేసి ప్రత్యేకంగా సుధాకర్‌ను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె.సనత్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా కార్తీక వనభోజనం

పొదలకూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): క్షీరాబ్ధి ద్వాదశిని పురస్కరించుకుని పట్టణంలోని దామోదర్ పెట్రోల్ బంక్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం కార్యక్రమం బుధవారం అట్టహాసంగా జరిగింది. ఉసిరిచెట్టు కింద వేంకటశ్వరసామి ప్రతిమను ప్రతిష్ఠించి, ఉసిరికలతో పూజించారు. గోవింద నామస్మరణలతో ఆ ప్రాంగణం మారుమోగింది. అనంతరం వనభోజం కార్యక్రమాన్ని నిర్వాహకులు నాగిశెట్టి దామోదర్‌రావు, శశిప్రభ ప్రారంభించారు. ఈ కార్యక్రమం తోట పెంచలయ్య, మంజుల దంపతులు, లక్కాకుల ఆనంద్, శేఖర్, లక్ష్మీ, కె.జగన్‌మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చెరువును తలపిస్తున్న పాఠశాల వీధి

బుచ్చిరెడ్డిపాళెం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని మినగల్లు జడ్పీ హైస్కూలు వీధి వర్షపు నీటితో చెరువును తలపిస్తోంది. దీనికితోడు వీధిలో అక్కడక్కడా గుంతలమయంగా ఉండడంతో స్కూలుకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ గుంతలో పడి ఓ విద్యార్థికి గాయాలయ్యాయి. ఇప్పటికైనా స్కూలుముందు వీధిలో రోడ్డును బాగు చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.


మినగల్లులో చెరువును తలపిస్తున్న జడ్పీ హైస్కూలు వీధి

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలుచుకున్న వారు, ప్రస్తుత చందాదారులకు పత్రిక పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ కింది ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలరు.
నెల్లూరు ఏసీఎం - 9985411424

న్యూ క్రాఫ్ట్ ఇండియా
క్రాఫ్ట్ బజార్
చేనేత వస్త్ర, హస్తకళా ప్రదర్శన మరియు అమ్మకం
సమయం : ఉదయం 11గం॥ నుండి రాత్రి 9.30 వరకు
తయారీదారులచే నేరుగా అమ్మకం
ప్రవేశం ఉచితం
చేనేత కార్మికులకు చేయూత నివ్వండి.. హస్తకళాకారులను ఆదరించండి..
ఓపెన్ గ్రౌండ్, కస్తూరిదేవి గార్డెన్స్ ఎదురుగా, కె.వి.ఆర్ పెట్రోల్ బంక్ దగ్గర, నెల్లూరు

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్ళపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755



పెరుగుతున్న మధుమేహ బాధితులు

- 7 నెలల్లో కొత్తగా 32,477 మందికి..
- అనధికారికంగా మరో పది వేలు ఉండొచ్చని అంచనా

- 6లో

'మట్కా' సక్సెస్ కోసం..

'మట్కా' చిత్రం విడుదల సందర్భంగా శ్రీవారి ఆశీస్సుల కోసం వచ్చామని ఆ చిత్ర హీరో వరుణ్ తేజ్ తెలిపారు. తిరుమల శ్రీవారిని బుధవారం ఉదయం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. సినిమా విజయవంతం కావాలని శ్రీవారిని ప్రార్థించేందుకు వచ్చామన్నారు. ఆలయం ముందు వరుణ్‌తేజ్‌ను చూసేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు. సెల్ఫీలు తీసుకునేందుకు ఎగబడ్డారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి



తలకోన ఆలయ అర్చకుడి సస్పెన్షన్

ఎర్రావారిపాలెం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి); తలకోన సిద్ధేశ్వరస్వామి ఆలయ అర్చకుడు సత్యప్రసాద్‌శర్మను సస్పెండ్ చేశారు. ఈమేరకు ఆలయ ఈఓ మమత బుధవారం ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల ఆలయంలో అర్చకులు ప్రసన్న స్వామి, సత్యప్రసాద్‌లు ఘర్షణ పడటంతో అధికారులు షోకాజ్ నోటీస్ ఇచ్చిన సంగతి తెలిసిందే. గడువు లోపు సమాధానం ఇవ్వకపోవడంతో సత్యప్రసాద్‌శర్మను తాత్కాలికంగా విధుల నుంచి తొలగించినట్లు ఈవో పేర్కొనారు. వారం రోజుల్లోగా ఆరోపణలపై ఆయన సంజాయిషీ ఇవ్వాల్సి ఉంటుందన్నారు.

ప్రజారోగ్యమే లక్ష్యంగా..!

ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. చాపకింద నీరులా విస్తరిస్తోన్న క్యాన్సర్ నియంత్రణకు దృష్టి పెట్టింది. తొలిదశలోనే గుర్తించడం ద్వారా నయం చేయొచ్చన్న భావనతో.. గురువారం నుంచి స్క్రీనింగ్ పరీక్షలు చేపట్టనుంది. దీంతో పాటు మరో ఐదు రకాల పరీక్షలూ నిర్వహించనుంది.

- తిరుపతి (వైద్యం), ఆంధ్రజ్యోతి



- కూటమి ప్రభుత్వం కార్యాచరణ
- 18 ఏళ్లు పైబడిన వారందరికీ నేటినుంచి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

జాతీయ ఆరోగ్య మిషన్, రాష్ట్రప్రభుత్వం గురువారం యూనివర్సల్ కామన్ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లను గుర్తించేందుకు స్క్రీనింగ్ చేయనున్నారు.అందుకు ఒక వైద్యాధికారితోపాటు ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి 18 ఏళ్లు పైబడిన వారందరికీ ఆరోగ్య పరీక్షలు చేస్తారు. వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించి సకాలంలో మెరుగైన వైద్యసేవలు అందించనున్నారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 58, అర్బన్ ఏరియాల్లో 25 పీహెచ్‌సీలు, హెల్త్ అండ్ వెలెనెస్ క్లినిక్స్ 440 ఉన్నాయి. ఒక్కో పీహెచ్‌సీ పరిధిలో రోజుకు ఒక ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశా కార్యకర్త ఐదు ఇళ్లకు వెళ్లి స్క్రీనింగ్ చేస్తారు. 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ రక్తపోటు, మధుమేహం,హెచ్‌బీ, ఆర్‌బీఎస్ వంటి పరీక్షలు చేస్తారు.ఏవైనా ఆరోగ్య సమస్యలుంటే వివరాలు నమో దు చేస్తారు. నోటి, రొమ్ము క్యాన్సర్‌కు సంబంధి చి ప్రాథమిక పరీక్షలు చేస్తారు. 30 ఏళ్లు పైబడిన మహిళలకు గర్భాశయ ముఖ ద్వార (సర్వైకల్ క్యాన్స ర్)కు సంబంధించి ప్రాథమిక పరీక్ష చేస్తారు. వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించి వివరాలను కమ్యూనిటీ బేస్డ్ అసెస్మెంట్ చెక్‌లిస్ట్(సీబాక్) యాప్‌లో నమోదు చేస్తారు. ఈ పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన వైద్య సామగ్రిని ఇప్పటికే కేటాయించారు. ఈ కార్యక్రమం కోసం 900 మందిని నియమించారు.

ఈ ఏడాది చేసిన స్క్రీనింగ్ పరీక్షలు

- టాటా క్యాన్సర్ ఆస్పత్రి: 48 వేల మందికి
- స్విమ్స్ ఆధ్వర్యంలో..: 9584
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ: 400

● వైద్య సేవలు ఇలా.

రొమ్ము, గర్భాశయ ముఖద్వార, నోటి క్యాన్సర్ లక్షణాలున్న వారిని గుర్తిస్తే మొదట జిల్లా ఆస్పత్రి, ఏరియా, సీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన నోడల్ అధికారులు పరీక్షలు నిర్వహిస్తారు. అక్కడే నయం చేయగలిగే స్థాయిలో ఉంటే వైద్యం అందిస్తారు, క్యాన్సర్ తీవ్రత ఎక్కువుంటే తిరుపతిలోని రుయాస్పత్రికి సిఫార్సు చేసి అక్కడే ఉచితంగా వైద్యం అందిస్తారు. ఈ ఆస్పత్రితో పాటు ఎన్టీఆర్ వైద్యసేవ అమలవుతున్న అస్పత్రులకు పంపుతారు. అక్కడ ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటారు.ఇంత పెద్ద స్క్రీనింగ్, సర్వే కార్యక్రమం నిర్వహించడం రాష్ట్రంలో ఇదే తొలిసారి. ఇందులో ప్రజల ఆహారపు అలవాట్ల నుంచి వారి మానసికస్థితి, అలవాట్లు, ఏం తింటారు, ఏం తాగుతారు, వారి స్థితిగతులేంటి, ఏ ఆహారం తీసుకుంటారనే విషయాలను కూడా ఈ స్క్రీనింగ్ కార్యక్రమంలో పొందుపరచనున్నారు. ప్రభుత్వం ముందు చూపుతో ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ సక్రమంగా నిర్వహిస్తే జిల్లాలో క్యాన్సర్‌ను తరిమికొట్టొచ్చు.

స్క్రీనింగ్ పరీక్షలకు సర్వం సిద్ధం



స్క్రీనింగ్ చేసేందుకు బృందాలన్నింటినీ సిద్ధం చేశాం. ఇప్పటికే వీరికి శిక్షణ ఇచ్చాం. పరీక్షలకు అవసరమైన సామగ్రిని సంబంధిత పీహెచ్‌సీలకు పంపించాం. 6 నుంచి 8 నెలల్లోపు స్క్రీనింగ్ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. ఇది చాలా మంచి కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి.

- శ్రీహరి, డీఎంహెచ్‌వో

తండ్రీ కొడుకులకు ఐదేళ్ల జైలు

- ఎర్రచందనం స్మగ్లింగ్ కేసుల్లో న్యాయస్థానం తీర్పు
- రూ.6 లక్షల జరిమానా విధించిన న్యాయమూర్తి





తోట చిన్న గంగయ్య - తోట చెంగయ్య

రేణిగుంట/మంగళం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన తండ్రీ కొడుకులకు ఎర్రచందనం కేసులప్రత్యేక కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.6లక్షల జరిమానా విదించారు. ఈ మేరకు టాస్క్‌ఫోర్సు అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రేణిగుంట మండలం కరకంబాడి బీటు కృష్ణాపురం సెక్షన్‌లో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం సిరివరం గ్రామానికి చెందిన తండ్రి తోట చిన్న చెంగయ్య, కుమారుడు చెంగయ్య పట్టుబడినట్లు పేర్కొన్నారు. వీరిద్దరిపై 2019 2022 సంవత్సరాల్లో కేసులను నమోదు చేశామన్నారు. ఇంత కాలంగా కొనసాగుతున్న విచారణలో వీరిని దోషులుగా గుర్తించి ఆర్ఎస్ఎస్ ఏడీజే న్యాయస్థాన న్యాయమూర్తి నరసింహమూర్తి తండ్రీ కొడుకులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు చెప్పారన్నారు. శిక్ష పడిన వారిని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించినట్లు టాస్క్‌ఫోర్స్ డీఎస్పీ బాలిరెడ్డి తెలిపారు. ఈ తీర్పు ఎర్రచందనం స్మగ్లర్లకు ఒక హెచ్చరికగా పనిచేస్తుందన్నారు.

రేపు మెము రైళ్లు పాక్షిక రద్దు

వేళచ్చేరి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): చెన్నై సెంట్రల్-గూడూరు సెక్షన్ పరిధిలోని తడ, సూళ్లూరుపేట మధ్య రైలుమార్గంలో మరమ్మతుల కారణంగా శుక్రవారం నెల్లూరు వెళ్లే మెము రైళ్లు కొన్ని పూర్తిగా, మరి కొన్ని పాక్షికంగా రద్దయినట్లు దక్షిణ రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది.

రద్దయిన మెము రైళ్లు...

- మూర్‌మార్కెట్ కాంప్లెక్స్ నుంచి ఉదయం 5.15 గంటలకు సూళ్లూరుపేటకు వెళ్లే 06741 నెంబరు మెము రైలు రద్దు.
- సూళ్లూరుపేట నుంచి ఉదయం 7.55 గంటలకు నెల్లూరు వెళ్లే 06745 నెంబరు మెము.
- నెల్లూరు నుంచి ఉదయం 10.20 గంటలకు సూళ్లూరుపేటకు వెళ్లే 06746 నెంబరు మెము రైలు.
- సూళ్లూరుపేట నుంచి మధ్యాహ్నం 12.35 గంటలకు మూర్‌మార్కెట్ కాంప్లెక్స్ వెళ్లే 06742 నెంబరు సబర్బన్ రైలు రద్దు.

పాక్షికంగా రద్దయినవి...

- 42401, 42403 నెంబర్లతో మూర్‌మార్కెట్ కాంప్లెక్స్ నుంచి తెల్లవారుజామున 4.15, 5 గంటలకు సూళ్లూరుపేట వెళ్లే సబర్బన్ రైళ్లు ఎలావూర్ వరకు మాత్రమే నడుస్తాయి.
- నెం.42405 సూళ్లూరుపేట నుంచి ఉదయం 6.45, 7.25 గంటలకు మూర్ మార్కెట్ కాంప్లెక్స్ బయల్దేరే రైళ్లు సూళ్లూరుపేటకు బదులుగా ఎలావూర్ నుంచి బయల్దేరనున్నాయి.

నాయుడుపేటలో 'జమ్మూతావి' నిలిపివేత

- 6 గంటల పాటు ప్రయాణికుల అవస్థలు

నాయుడుపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): చెన్నై నుంచి జమ్మూకాశ్మీర్ వెళ్లే జమ్మూతావి ఎక్స్‌ప్రెస్‌ను బుధవారం నాయుడుపేట రైల్వేస్టేషన్‌లో 6గంటల పాటు నిలిపివేశారు. తెలంగాణ రాష్ట్రంలోని రామగుండం - పెద్దపల్లి మధ్య రైల్వే ట్రాక్ మరమ్మతులకు గురవడంతో జమ్మూతావి ఎక్స్‌ప్రెస్‌ను నాయుడుపేట వద్ద నిలిపివేసినట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ఉదయం 7 గంటలకు ఆగిన జమ్మూతావి ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 12.45 గంటలకు బయలుదేరి వెళ్లింది. సుమారు 6గంటల పాటు ప్రయాణికులు అవస్థలు పడ్డారు.



నాయుడుపేట రైల్వేస్టేషన్‌లో ఆగి ఉన్న జమ్మూతావి ఎక్స్‌ప్రెస్

సికింద్రాబాద్- తిరుపతి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రద్దు

తిరుపతి(సెంట్రల్), నవంబరు13 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీని దృష్టిలో వుంచుకొని సికింద్రాబాదు- తిరుపతి మధ్య బుధ, గురువారాల్లో రాకపోకలు నిర్వహించే ప్రత్యేక రైళ్ళ(07041-07042) రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఎ.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. టికెట్లు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు గుర్తించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

Office of the Regional Joint Commissioner New Balaji Colony, Tirupati District

TENDER NOTICE

NIT.No. D1/140274/(51) / 40 / 2024 Dt: 28-10-2024

Tenders are invited through e-Procurement platform for **1)** Construction of Pilgrim Amenities Center (PAC) over the first floor of Office of the Regional Joint Commissioner, New Balaji Colony, Tirupati District. **2)** Construction of mini function hall in the site belongs to Sri Venkatarayasettisatram, Santhapeta, Chittoor (T&M), Chittoor (D).

For details please visit www.apeprocurement.gov.in website.

Regional Joint Commissioner, Tirupati .

అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు

- సరిహద్దు చెక్‌పోస్టులను తనిఖీ చేసిన ఎస్పీ

చంద్రగిరి/తడ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఇసుక, గ్రావెల్, ఎర్రచందనం, మత్తు పదార్థాల అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకొంటున్నట్లు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. బుధవారం ఆయన నాగలాపురం సురుటుపల్లి, తడ వద్ద బీవీపాలెం చెక్ పోస్టులతో పాటు రాత్రి చంద్రగిరి మండలం గాదంకి టోల్ ప్లాజా వద్ద తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరును ఆరా తీశారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులతో మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు. ఆ సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాలు జిల్లా నుంచి రవాణా కాకుండా కట్టడి చేయాలన్నారు. ఇక, బీములవారిపాలెం చెక్‌పోస్టులో రికార్డులను తనిఖీ చేసిన ఆయన కెమెరాల పనితీరు, వాహనాల తనిఖీ పరిశీలించారు. అలాగే, నాగలాపురం మండలం సురుటుపల్లి వద్ద చెక్‌పోస్టునూ పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో చంద్రగిరి సీఐ సుబ్బరామిరెడ్డి, ఎస్ఐలు... పుత్తూరు, శ్రీసిటీ డీఎస్పీలు రవికుమార్, పైడేశ్వరరావు, సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ, ఎస్‌బీ సీఐలు విక్రమ్, శ్రీనివాసులు, ఎస్ఐ కొండపనాయుడు ఉన్నారు.



తడ చెక్‌పోస్టులో తనిఖీ చేస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు, సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ కొండపనాయుడు

Code : ANCP

ANNAMACHARYA COLLEGE OF PHARMACY

(AUTONOMOUS)

Estd : 2003 New Boyanapalli, RAJAMPET, Annamayya Dist. A.P.-516126

SPOT & CAT-B ADMISSIONS 2024-25

Eligible candidates for admission into 1st Year M.Pharmacy (Pharmacology, Pharmaceutics, Ph. Chemistry, Pharamaceutical Quality Assurance) and **Pharm.D (PB)** Courses who have not taken admission in any college can attend for the **Spot** and **Category-B** admissions on or before 21.11.2024 at the institute premises with all original documents & necessary fee for filling-up the vacant seats as per guidelines of convenor APPGECET - 2024.

Contact : 9848998651, 9912342118 PRINCIPAL

Website : www.ancpap.in, Mailid : ancpact@gmail.com

నాలుగైదు రోజుల్లో 'సిట్' రాక!

తిరుపతి(నేరవిభాగం), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): టీటీడీలో లడ్డూకు వినియోగించిన కల్తీ నెయ్యిపై విచారణకు సిట్ అధికారులు నాలుగైదు రోజుల్లో తిరుమలకు రానున్నారు. ఈ సిట్‌లో ఐదుగురు సభ్యులను సీబీఐ నియమించింది. వీరిలో హైదరాబాదు సీబీఐ జాయింట్ డైరెక్టర్ వీరేష్ ప్రభు, సీబీఐ ఎస్పీ మురళిరంభ, విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్‌జెట్టి, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారి సభ్యులుగా ఉన్నారు. విచారణ నిమిత్తం ఈ బృందం మరో నాలుగైదు రోజుల్లో తిరుపతికి రానున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. వారికోసం తాత్కాలికంగా ఒక కార్యాలయం ఏర్పాటు చేస్తున్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.81 కోట్లు

తిరుమల, నవంబరు13(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారికి హుండీ ద్వారా రూ.3.81 కోట్లు లభించింది. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ మంగళవారం లెక్కించింది. ఆదాయ వివరాలను టీటీడీ బుధవారం ఉదయం ప్రకటించింది.

త్వరలో బకాయిల చెల్లింపు

- విద్యార్థులను ఇబ్బంది పెట్టొద్దు
- కళాశాలల యాజమాన్యాలకు కలెక్టర్ సూచన

తిరుపతి(కలెక్టరేట్) నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఆర్టీఎఫ్, ఎంటీఎఫ్ బకాయిలను ప్రభుత్వం త్వరలో కళాశాలల ఖాతాలకు చెల్లించనున్నట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. గత ప్రభుత్వంలో తల్లుల ఖాతాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ నగదు జమ చేసేవారని, ప్రస్తుత ప్రభుత్వం కళాశాలల ఖాతాలకు నేరుగా బదిలీ చేస్తూ పాత విధానాన్ని పునరుద్ధరించనుందని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం, పరీక్షలు రాయనివ్వకపోవడం వంటివి చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రజక కార్పొరేషన్‌లో ఇద్దరికి డైరెక్టర్ పదవులు

తిరుపతి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం జిల్లా నుంచీ ఇద్దరిని ఏపీ రజక అభివృద్ధి కార్పొరేషన్‌లో డైరెక్టర్లుగా నియమించింది. వీరిద్దరూ టీడీపీకి చెందిన వారే. కార్పొరేషన్‌లో మొత్తం 15 మంది డైరెక్టర్లను బుధవారం నియమించారు. వీరిలో చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన అన్నసముద్రం మదన్ మోహన్, తిరుపతికి చెందిన అరగొండ చంద్ర ఉన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన

తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించినదని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాలిందిగా రుణగ్రహీత/హామీదార్లను కోరుతూ రుణగ్రహీత/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీత/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు షెడ్యూల్ ఆస్తిలో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను "ఎక్కడ ఎలా ఉన్నవో అక్కడ అలా" "అక్కడ ఏమున్నదో అదే" "అక్కడ ఏది ఉంటే అదే" మరియు "ఎటువంటి అవలంబన లేకో" ప్రాతిపదికన తేది: **25 నవంబర్ 2024న మ.12.30గం. నుండి మ.3.30 గం.వరకు** (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు మరియు బకాయి మొత్తం వివరాలు

క్రమ	బ్రాంచ్ పేరు	రుణ ఖాతా నం	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీసు తేది	స్థూల బరువు	నికర బరువు
1	నగరి NRI (AP)	xxxxxxxxxxxx6241	ఇ సూర్య	65924	24-సెప్టెంబర్-24	14.3	12.42
2	శ్రీ కాళహస్తి SRIK (AP)	xxxxxxxxxxxx2626	పల్లవ్వ అంజలి	84350.5	24-సెప్టెంబర్-24	15.8	15
3	చిత్తూర్ (AP)	xxxxxxxxxxxx3284	పి.మనోజ్ కుమార్	1269649	25-అక్టోబర్-24	268.3	256.5
4	చిత్తూర్ (AP)	xxxxxxxxxxxx5219	పి.మనోజ్ కుమార్	737940	25-అక్టోబర్-24	160.1	150.7
5	లీలామహల్ CEN TUP (AP)	xxxxxxxxxxxx3350	ప్రవీణ్ కుమార్ వర్మ ఎర్రరాజు	151447.83	01-అక్టోబర్-24	43.5	40.5
6	నగరి NRI (AP)	xxxxxxxxxxxx8622	వి.దుండయ్య	61855	07-జూన్-24	16.9	15.21
7	కుప్పం C6241 (AP)	xxxxxxxxxxxx2381	బి.శివ కుమార్	142716	25-అక్టోబర్-23	24	22.5
8	కుప్పం C6241 (AP)	xxxxxxxxxxxx5982	ఎస్.సురేంద్ర బాబు	95693	30-జులై-24	24.92	24.02
9	శ్రీ కాళహస్తి SRIK (AP)	xxxxxxxxxxxx5320	జి.హేమంత్ కుమార్	139764	25-అక్టోబర్-23	19.2	18.7
10	సూళ్లూరుపేట(AP)	xxxxxxxxxxxx0974	పత్రి అమని	93136	26-ఆగస్ట్-24	21.2	20

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్పు చేయు/ఖాతాను తొలగించు హక్కు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ కలిగియున్నది. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ విక్రయదారు వెబ్‌సైట్) **మ.12.30 గం. నుండి మ.3.30 గం.** (సమయం) వరకు నిర్వహించబడుతుంది. సవివరమైన నియమనిబంధనల కొరకు ఇవ్వబడిన వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ విక్రయదారు వెబ్‌సైట్)కు లాగాన్ చేయగలరు.

ప్రదేశం :చిత్తూర్ జిల్లా — అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

షార్‌ను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌లు

సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం షార్‌ను బుధవారం ట్రైనీ ఐఏఎస్‌ల బృందం సందర్శించింది. వారికి షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ స్వాగతం పలికారు. షార్‌లోని ప్రయోగ వేదికలు, మిషన్ కంట్రోల్ సెంటర్, స్పేస్ మ్యూజియాన్ని చూపించి వివరించారు. అంతకుముందు పులికాట్ సరస్సునూ సందర్శించారు. ఆర్డీవో కిరణ్మయి, తహసీల్దారు నరసింహరావు, డీఎఫ్‌వో హారిక తదితరులు పాల్గొన్నారు. నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రాన్ని 9 మంది ట్రైనీ ఐఏఎస్ అధికారులు సందర్శించారు.



- సూళ్లూరుపేట, ఆంధ్రజ్యోతి

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032. నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,ఐరం క్వా పార్క్, జనరల్4/1,TTC, ధానే బేలాపూర్ రోడ్,మన్పోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించుటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం వేయు తేది: 22.11.2024, వేలం వేయు చిరునామా: **SHRIRAM FINANCE LIMITED, D NO.1 416A,1ST FLOOR ,ICS ROAD GUDUR ,TIRUPATHI DIST -524101**

లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు	లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు
GUDRBPJ2402090002	JOGI ANKA RAO	VENKGPJ2405110003	ESAMBADI PARVATHI
GUDRBPJ2402090003	JOGI ANKA RAO	VENKGPJ2405250001	VANTARI SUBHASHINI
GUDRBPJ2402190002	JOGI ANKA RAO	VENKGPJ2405290001	NIDIGINTI YOGENDRAVARMA
GUDRBPJ2405070002	BANDI SAI		
GUDRBPJ2405110001	PARASMAL MANISH KUMAR	NDPETPJ2405100012	KUNCHALA RAVICHANDRA
GUDRBPJ2405110011	GIDDANGI NAGARAJU	NDPETPJ2405150001	KOTAPURI VENKAIAH
GUDRBPJ2405150006	SHAIK JAVID	NDPETPJ2405160001	PAMANJI PRASSANNA KUMAR
GUDRBPJ2405180003	GIDDANGI NAGARAJU	NDPETPJ2405220001	YERRABOTHU VIDYASAGAR YERRABOTHU
GUDRBPJ2405180004	PARASMAL MANISH KUMAR		
GUDRBPJ2405230002	PARASMAL MANISH KUMAR	NDPETPJ2405270001	EGA SRIKANTH
GUDRBPJ2405280001	THALLAM SAI	NDPETPJ2405290002	BADUGU VENKATESH
VENKGPJ2405110001	G VENKATESH	NDPETPJ2405310001	SHAIK MYMOON BEE
VENKGPJ2405110002	ESAMBADI PRASANTH	NDPETPJ2405310002	SHAIK RASUL

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ **P BABU** ను సంప్రదించవచ్చు. సమయా భావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 12.11.2024 — సం/- అధీకృత అధికారి

స్థలం : నెల్లూరు — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వేలం వేయు తేది: 22.11.2024, వేలం వేయు చిరునామా: **SHRIRAM FINANCE LIMITED, D. NO. 5 184, 1ST FLOOR, UPSTAIRS HERO SHOW ROOM ,GNT ROAD, SULLURPET TIRUPATHI DIST 524121**

లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు	లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు
SLRPTPJ2405090001	JADA HARISH	SLRPTPJ2405090004	SURESH CHILAKA
SLRPTPJ2405090003	SURESH CHILAKA	SLRPTPJ2405090007	GUMMADI VENKAIAH
SLRPTPJ2405090004	SURESH CHILAKA	SLRPTPJ2405090008	KANUBOYINA MURALI

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ **P BABU** ను సంప్రదించవచ్చు. సమయా భావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 12.11.2024 — సం/- అధీకృత అధికారి

స్థలం : నెల్లూరు — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆహారం కోసం ఎదురుచూస్తూ..



వాహనాల వైపు చూస్తూ నిలబడి ఉన్న దుప్పులు

● ఘాట్ రోడ్లపైకి వచ్చేస్తున్న దుప్పులు, జింకలు

వాహనాల్లో వెళ్లే వారు ఏమైనా పెట్టకపోతారా అన్నట్టుగా తిరుమల ఘాట్‌రోడ్డులో కొన్ని దుప్పులు, జింకలు ఎదురుచూస్తూ గడిపేస్తున్నాయి. సాధారణంగా వైల్డ్‌లైఫ్ చట్టాల ప్రకారం అడవి జంతువులకు మనుషులు ఫీడింగ్ ఇవ్వడం నిషేధం. ఇందులో భాగంగానే అలిపిరి మార్గంలో వచ్చే మార్గంలోని పార్కులో ఉన్న జింకలను కూడా టీటీడీ అధికారులు మూడేళ్ల క్రితమే అడవిలోకి విడిచిపెట్టారు. దీంతో కాలినడకన వచ్చే భక్తులు ఆహారం అందించే విధానం తగ్గింది. అయితే శ్రీవారి దర్శనం ముగించుకుని తిరుగు ప్రయాణమయ్యే భక్తులు జింకలను, దుప్పులను దగ్గరగా చూసేందుకు వాహనాలు ఆపి మరీ తమ వద్దనున్న వివిధ రకాల ఆహార పదార్థాలను పెడుతుంటారు. ఇలా చాలా వరకు దుప్పులు, జింకలు భక్తులు ఇచ్చే ఆహారం కోసం అలవాటు పడ్డాయి. దీంతో జింకలపార్కు సమీపంలో ఉన్న రోడ్డుపైకి తరచూ జింకలు, దుప్పులు వచ్చేస్తున్నాయి. భక్తులు పెట్టే ఆహార పదార్థాల కోసం ఎదురు చూస్తూ కనిపిస్తున్నాయి. 'అడవి జంతువులకు ఫీడింగ్ ఇవ్వకండి' అంటూ బోర్డులు ఏర్పాటు చేసిన క్రమంలో చాలా మంది వెళ్లిపోతున్నారు. దీంతో జంతువులు మాత్రం రోడ్డు సమీపంలోనే ఉండిపోతున్నాయి. రోడ్డుకి సమీపానికి వస్తున్న ఈ జంతువులకు ఇబ్బంది లేకుండా ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకోవాలని కొందరు భక్తులు అభిప్రాయపడుతున్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి



తిరుమలలో కేజ్రీవాల్

ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ శ్రీవారి దర్శనార్థం బుధవారం రాత్రి తిరుమల చేరుకున్నారు. శ్రీకృష్ణ అతిథి గృహం వద్ద ఆయనకు రిసెప్షన్ సిబ్బంది, పార్టీ నేతలు స్వాగతం పలికారు. గురువారం ఉదయం ఆయన శ్రీవారిని దర్శించుకోనున్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

నేడు ప్రపంచ డయాబెటిక్ డే





7 నెలలు.. 32 వేల మంది

'అడ్డంకులను బద్దలు కొట్టడం... అంతరాలను పూడ్చడం' ప్రపంచ మధుమేహ దినోత్సవం-2024 సందర్భంగా ప్రపంచ ఆరోగ్యసంస్థ నినాద మిది. డయాబెటిస్‌తో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ సమగ్రమైన, సరసమైన, నాణ్యమైన చికిత్స ఇవ్వాలనేదే దీని సారాంశం. కాగా, జిల్లాలో రోజు రోజుకు మధుమేహ బాధితులు పెరిగిపోతున్నారు గత ఏడు నెలల్లో 32,477 మంది కొత్తగా మధుమేహంతో బాధపడుతున్నట్టు అధికారిక లెక్క. దీంతో సంబంధం లేకుండా మరో పది వేల మంది ఉంటారని వైద్య వర్గాలు చెబుతున్నాయి. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లే దీనికి కారణంగా తెలుస్తోంది.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి

● జిల్లాలో పెరుగుతున్న మధుమేహ బాధితులు ● అనధికారికంగా మరో పది వేల మంది ఉండొచ్చని అంచనా



డయాబెటిక్ ఫుట్‌ను అశ్రద్ధ చేయొద్దు

మధుమేహ వ్యాధి అదుపులో లేని వారు పెరిఫెరల్ న్యూరోపతికి గురవుతుంటారు. కాళ్లలో సన్నటి నరాలు దెబ్బతిని రక్తప్రసరణ తగ్గి చిన్న అల్సర్ వస్తుంది. చెప్పుల వల్ల, చెప్పులు లేకుండా నడవడం వలన చిన్న దెబ్బలు ఏర్పడి పెద్దపుండులాగా మారిపోతుంటాయి. న్యూరోపతి వలన స్పర్శ తెలియకుండా ఎండాకాలంలో కాళ్ల వేడికి బొబ్బలు వచ్చి అల్సర్‌గా మారుతుంది. తొలిదశలో చికిత్స చేసుకోకుండా నిర్లక్ష్యం చేస్తే ఎముకలు దెబ్బతినడం వలన వేలు తీసేసే పరిస్థితి వస్తుంది. సెప్టిక్ ఎక్కువైనప్పుడు కాళ్లకూడా తీసేయాల్సి ఉంటుంది. చెప్పులు మెత్తగా ఉండేవి వాడాలి. చెప్పులు లేకుండా బయట నడవకుండా ఉండడం మంచిది. షుగర్ వ్యాధి ఉన్నవాళ్లలో 6శాతం మంది వరకు డయాబెటిక్ ఫుట్‌తో బాధపడుతుంటారు. కాళ్లలో రక్తప్రసరణ సరిగ్గా ఉందోలేదో చూసుకోవాలి. డాప్లర్ అల్ట్రా సౌండ్ సులభంగా చేసుకునే మార్గాలు ఓపీలో అందుబాటులోనే వచ్చాయి. అదే డ్రెస్సింగ్ మెటీరియల్‌కూడా స్టెరైల్, నాణ్యమైనవి ఉన్నాయి. అందువల్ల కాళ్లకు గాయాలు ఉన్నట్టుగుర్తించిన వెంటనే తగిన చికిత్స తీసుకుంటే ఉపశమనం పొందవచ్చు.

- డాక్టర్ హరినాథ రెడ్డి, సీనియర్ జనరల్ సర్జన్, హర్షిత ఆస్పత్రి



సరైన ఆహారం, నడక తప్పనిసరి

మధుమేహం బయటపడ్డ నాటినుంచే మందులు మొదలుపెట్టడం తప్పనిసరి. ఇంకోసారి పరీక్ష చేసి చూద్దామంటూ తాత్సారం చేయరాదు. మందులతో పాటు ఆహార వ్యాయామ నియమాలూ పాటించాలి. మన దగ్గర మధుమేహం ఆలస్యంగా బయటపడుతుండటం, గుర్తించినప్పటి నుంచే చాలామందిలో ఏదో ఒక సమస్య కనిపిస్తోంది. జెనిటిక్ (కుటుంబ చరిత్ర), జీవనశైలిలో మార్పుల వలన మధుమేహానికి గురవుతున్నారు. రోజుకు 5వేల నుంచి 10వేల అడుగులు తప్పకుండా నడవాలి. తక్కువ కొవ్వు, తక్కువ పిండిపదార్థాలు, అధిక ప్రొటీన్, ఫైబర్ ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. పోషకాలు పుష్కలంగా ఉండే ఆహారం తీసుకోవడం అందరికీ చాలా ముఖ్యం. డయాబెటిస్ ఉన్నవారు ఈ విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలి. షుగర్ తక్కువగా ఉండే పండ్లు, బీన్స్, పప్పుధాన్యాలు, నట్స్, సీడ్స్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని విటమిన్ డీ మెరుగుపరుస్తుంది. గుడ్లు, ఫ్యాటీఫిష్, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో విటమిన్ డీ ఉంటుంది. అదేవిధంగా మెగ్నీషియం, జింక్, పొటాషియం, క్రోమియం కూడా షుగర్ నియంత్రణలో ఉండేందుకు తోడ్పడుతుంది. ఆకుకూరలు, నట్స్, కూరగాయలు, సీడ్స్, ధాన్యాల్లో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది.

- డాక్టర్ దుర్గాప్రసాద్, డయాబెటాలజిస్ట్, గాయత్రి ఆస్పత్రి



బహుమతులు అందుకున్న అమరరాజా సంస్థకు చెందిన 12 బృందాలు

'అమరరాజా'కు 12 బంగారు పతకాలు

రేణిగుంట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): అమరరాజా సంస్థ అంతర్జాతీయ స్థాయిలో 12 బంగారు పతకాలను గెలుచుకుంది. బుధవారం శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగిన 49వ అంతర్జాతీయ క్వాలిటీ కంట్రోల్ సర్కిల్ పోటీల్లో 14 దేశాల నుంచి 800 బృందాలు.. 5వేల మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో అమరరాజా సంస్థ లీడ్ యాసిడ్ బ్యాటరీ తయారీ, పవర్ కన్వర్షన్, ఉత్పత్తులు, ఇంజనీరింగ్, ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఇండస్ట్రియల్ సర్వీసెస్, ఆహార ఉత్పత్తులు వంటి వివిధ రంగాల్లో 12 బృందాలు 12 బంగారు పతకాలు సాధించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హర్షవర్ధన్ గౌరినేని మాట్లాడుతూ... ఉమ్మడి లక్ష్యం దిశగా కలిసికట్టుగా పనిచేసినపుడే పూర్తిస్థాయి విజయాలు అందుకుంటామని దీనిని నిరంతరం నిరూపిస్తున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడంపై చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ నరసింహులునాయుడు హర్షం వ్యక్తం చేశారు. తాము పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలకు ఈ విజయాలు నిదర్శనమని అమరరాజా సంస్థ పేర్కొంది.

గర్భిణులకు మెరుగైన వైద్యం అందించండి

ప్రసూతి ఆస్పత్రిలో అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి(వైద్యం), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కాన్పుల కోసం వచ్చే గర్భిణులకు అన్ని సదుపాయాలతో కూడిన మెరుగైన వైద్య సేవలను అందించేందుకు వైద్యాధికారులు కృషి చేయాలని కలెక్టర్ వెంకటేశ్వర్ సూచించారు. తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో బుధవారం సాయంత్రం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ హోదాలో సభ్యులతో కలిసి ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఆస్పత్రి ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పార్కింగ్ సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. అలాగే ఆస్పత్రిలో నిత్యం రోగుల సేవలో ఉండే పీజీ వైద్యులకు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం పలు విషయాలకు సంబంధించి ఆయన కమిటీ సభ్యులతో చర్చించారు. జనరేటర్ మరమ్మతులకు గురవడంతో కాన్పులు, శస్త్ర చికిత్సలు చేసే సమయంలో విద్యుత్తు కోతల వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ చెప్పారు. కొత్త జనరేటర్ కొనుగోలుకు రూ. 14 లక్షలను కలెక్టర్ విడుదల చేశారు. మరమ్మతులకు గురైన వైద్య పరికరాలను బాగు చేయించాలని, అవసరమైతే కొత్తవి కొనుగోలు చేయడానికి నిధులను విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు మౌర్య, డీఎంహెచ్‌వో శ్రీహరి, ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖరన్, రుయా, ప్రసూతి ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లు రవిప్రభు, పార్థసారథిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూరక్ష రాళ్లపై పేరు తొలగింపునకు టెండర్ల ఆహ్వానం

తిరుపతి(కలెక్టరేట్), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రీసర్వే చేసిన గ్రామాల్లో పాతిన 3,98,872 భూరక్ష రాళ్లపై ఉన్న పేర్లను తొలగించేందుకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కొక్క రాయిపై పేరును తొలగించేందుకు రూ.15 చొప్పున టెండర్లు పిలుస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 18వ తేదీలోపు తిరుపతిలోని జిల్లా సర్వే భూరికార్డుల శాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు 7075354941ను సంప్రదించాలని కోరారు.

జిల్లాలో ముసురు

తిరుపతి(కలెక్టరేట్) నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో బుధవారం కూడా జిల్లాలో వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు అడపదడపా వర్షం పడుతూనే ఉంది. దీంతో వాతావరణం చల్లబడింది. బుచ్చినాయుడుకండ్రిగలో 78.8మి.మీ., చిల్లకూరు 75.2, గూడూరు 68.8, డక్కిలి 57.2, రామచంద్రాపురం 54, తడ 51.4, కోట, దొరవారిసత్రం48.2, చిట్టమూరు 46.2, పిచ్చాటూరు 43.4, వడమాలపేట 43, బాలాయపల్లి 40.4, తిరుపతి రూరల్ 36.8, తిరుపతి అర్బన్ 35.4, రేణిగుంట 35.2 వర్షపాతం నమోదైంది.

ట్రాన్స్‌కో అదనపు ఎస్పీగా జనార్దననాయుడు

తిరుపతి(నేరవిభాగం), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): తిరుపతి ట్రాన్స్‌కో అదనపు ఎస్పీగా జనార్దననాయుడిని నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.గతంలో ఏసీబీలో పనిచేసిన ఆయన్ను ప్రస్తుతం తిరుపతిట్రాన్స్‌కోలో నియమించారు.

నేటి నుంచి ఎంటెక్ స్పాట్ అడ్మిషన్లు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు) నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పద్మావతి మహిళా యూనివర్సిటీలో గురువారం నుంచి స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 17వ తేదీ వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది. అర్హతలు, ఖాళీలు, ఫీజు వివరాల కోసం 9573589744లో సంప్రదించాలని వర్సిటీ పీఆర్వో డాక్టర్ శ్రీరజని కోరారు.



భాకరాపేట ఘాట్ రోడ్డులో లోయలో పడిన కారు

లోయలో పడిన కారు

● ఆరుగురికి గాయాలు

చంద్రగిరి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): భాకరాపేట ఘాట్ రోడ్డులో కారు అదుపు తప్పి లోయలో పడింది. ఈప్రమాదంలో ఆరుగురికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు బళ్లారి నుంచి మోహన్‌బాబు, భార్య రేణుక అత్త అనంతమ్మ, పిల్లలు కిషోర్ బాబు, వనిత, మోక్షితలు మంగళవారం రాత్రి తిరుమల శ్రీవారి దర్శనానికి కారులో వస్తున్నారు. భాకరాపేట ఘాట్ రోడ్డులోకి రాగానే కారు అదుపు తప్పింది. రోడ్డు పక్క లోయలో పడింది. కారులో ఉన్న ఆరుగురికీ గాయాలయ్యాయి. క్షతగ్రాతులను ఆటోలో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నిస్ విజేతగా ఎస్వీ వ్యవసాయ కళాశాల

ముగిసిన అంతర కళాశాలల క్రీడాపోటీలు

తిరుపతిరూరల్, నవంబరు13(ఆంధ్రజ్యోతి): ఎస్వీ వ్యవసాయ కళాశాల వేదికగా ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ వర్సిటీ పరిధిలోని అంతర కళాశాలల విద్యార్థులకు మూడ్రోజులపాటు నిర్వహించిన మొదటిదశ క్రీడా పోటీలు బుధవారంతో ముగిశాయి. చివరిరోజు జరిగిన బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీల ఫైనల్స్‌లో ఆతిథ్య ఎస్వీ వ్యవసాయ కళాశాల జట్టు విజేతగా నిలచింది. బాస్కెట్‌బాల్‌లో శ్రీకాకుళం వ్యవసాయ కళాశాలపై, టేబుల్ టెన్నిస్‌లో బాపట్ల వ్యవసాయ కళాశాల జట్టుపై ఎస్వీ వ్యవసాయ కళాశాల జట్టు రాణించి విజేతగా నిలిచిందని ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ రవికాంత్ రెడ్డి పేర్కొన్నారు. ముగింపు కార్యక్రమానికి అతిథులుగా హాజరైన అదనపు ఎస్పీ రవిమనోహరాచారి, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ జి.రాంప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు. సైబర్‌నేరాలు, మత్తుపదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలను చైతన్యపరచాలని తెలిపారు. కాగా వివిధ క్రీడల్లో విజేతలుగా నిలచిన జట్లకు అవార్డులను ప్రదానం చేశారు. అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంవీ రమణ, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, పాల్గొన్నారు.



ఎస్వీ వ్యవసాయ కళాశాల జట్టుకు బహుమతులు అందిస్తున్న ఏఎస్పీ రవిమనోహరాచారి

సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెబాట తప్పదు



జేసీకి సమ్మె నోటీసు అందజేస్తున్న 108 సిబ్బంది

తిరుపతి(వైద్యం), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ప్రజల ప్రాణాలు నిలబెట్టేందుకు అహర్నిశలు పనిచేస్తున్న 108 సిబ్బంది సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఈ నెల 25 నుంచి సమ్మెబాట తప్పదని 108 జిల్లా అధ్యక్షుడు మహేష్ తెలిపాడు. ఈ విషయంపై 108 సిబ్బంది బుధవారం కలెక్టరేట్‌లో జేసీ శుభం బన్సల్‌ను కలిసి సమ్మె నోటీసు అందించారు. 108 సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే రాయితీలను కల్పించాలని కోరుతూ గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 108 జిల్లా అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల ప్రాణాలను రక్షించడంలో పనిచేసే తమకు జీతాలు కూడా సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నామన్నారు. దీనికితోడు తమ నిర్వహణ బాధ్యతలను ప్రవేటు ఏజన్సీలకు అప్పగించడం వలన ప్రభుత్వం నుంచి ఎటువంటి బెన్‌ఫిట్స్ కూడా అందడం లేదన్నారు. వెంటనే తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతోపాటు ప్రభుత్వం కల్పించే అన్నీ రాయితీలను అందించాలన్నారు. లేకపోతే ఈ నెల 25 నుంచి సమ్మెలోకి వెళతామన్నారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్‌ను కలిసి ఆయనకు కూడా సమ్మె నోటీసు అందించారు.



విత్తనాలను పరిశీలిస్తున్న అధికారులు

రాయితీపై విత్తనాల పంపిణీ

తిరుపతి(ఎంఆర్‌పల్లె), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రాయితీపై విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. వరి విత్తనాలు 7,500 క్వింటాళ్లు (ఆర్ఎన్ఆర్ 15048 రకం 3,800 క్వింటాళ్లు) (కేఎన్ఎం 1639రకం 3,700 క్వింటాళ్లు) అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. వేరుశనగ విత్తనాలు 4,102 క్వింటాళ్లు (కే-6రకం 2,800 క్వింటాళ్లు) (టీసీజీఎస్ 1694 రకం 1,302 క్వింటాళ్లు) 40 శాతం రాయితీపై పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. మినుము విత్తనాలు 50శాతం రాయితీతో వీబీఎన్ 8 రకం 53 క్వింటాళ్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. 50శాతం రాయితీతో 18 క్వింటాళ్ల వైఎల్ఎం 66 రకం నువ్వులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. కాగా, 80శాతం రాయితీతో కంటింజెన్సీ కింద వరి విత్తనాలు (కేఎన్ఎం1638రకం) 73.8 క్వింటాళ్లు రైతులకు సరఫరా చేసినట్లు తెలిపారు.

పన్ను చెల్లించని వాహనాలపై కొరడా

● జిల్లావ్యాప్తంగా 1,505 వాహనాలపై కేసు నమోదు



తిరుపతి (జీవకోన), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): త్రైమాసిక పన్నులు చెల్లించని ప్రైవేటు (ఎల్లోబోర్డు) వాహనాలపై రవాణా శాఖ కొరడా ఝళిపిస్తోంది. గడువు ముగిసినా పన్ను చెల్లించని వాహనాలపై కేసు నమోదు చేయాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లను జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశించారు. దీంతో అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. పన్ను చెల్లించిన వాహనానికి ఒక మాసం వెసలుబాటు ఇస్తారు. తదుపరి మాసంలో వాహనం పట్టుబడితే వంద శాతం, తర్వాత నెలలో అయితే 200శాతం జరిమానా విధిస్తారు. జిల్లావ్యాప్తంగా అక్టోబరులో 1,420 వాహనాలపై కేసులు నమోదు చేయగా రూ.1.5కోట్లు, ఈనెల 11వ తేదీ వరకు 85 వాహనాలపై కేసులు నమోదు చేయగా 11 రోజుల్లో రవాణా శాఖకు రూ.93లక్షలు ఆదాయం చేకూరింది.

సకాలంలో పన్నులు చెల్లించండి

ప్రైవేటు వాహనాలకు సంబంధించి త్రైమాసిక పన్నులను సకాలంలో చెల్లించేలా యజమానులు చొరవ తీసుకోవాలి. చెల్లించకుండా రోడ్లపై తిరిగితే జరిమానా తప్పదు. వాహనాల యజమానులు రవాణా శాఖ అభివృద్ధికి సహకరించాలి.

- మురళీమోహన్, జిల్లా రవాణాశాఖ అధికారి

గూడూరును నెల్లూరు జిల్లాలో కలపండి: పాశం



గూడూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ విన్నవించారు. బుధవారం శాసనసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం జిల్లాల విభజన సందర్భంగా గూడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలపడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలు తిరుపతికి వెళ్లాలంటే సుమారు 140 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వుంటుందని తెలిపారు. గూడూరు నుంచి నెల్లూరుకు 40 కిలోమీటర్ల దూరం ఉండడంతో ప్రజలకు, ఉద్యోగులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో, ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబునాయుడు గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మేరకు నియోజవకర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని విజ్ఞప్తి చేశారు.

పేపర్ ప్లేట్స్ తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం

రూ.5లక్షల నష్టం

నాయుడుపేట టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట - తిమ్మాజికండ్రిగ సమీపంలో ఉన్న పేపర్ ప్లేట్స్ తయారీ కేంద్రంలో అగ్ని ప్రమాదం జరిగింది. దివ్యాంగురాలు కృష్ణవేణి దాతల సహకారంతో... ట్రస్టు ఆధ్వర్యంలో పేపర్ ప్లేట్స్ తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తోంది. ప్రతిరోజూ ప్రభుత్వ వైద్యశాల వద్ద రోగులకు ట్రస్టు ఆధ్వర్యంలో కృష్ణవేణి భోజన ప్యాకెట్లను అందిస్తుంది. బుధవారం సిబ్బందితో కలసి భోజన ప్యాకెట్లు అందించేందుకు వెళ్లారు. అదే సమయంలో తయారీ కేంద్రం నుంచి మంటలు రావడంతో స్థానికులు అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపకశాఖ సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అప్పటికే కొంత సామగ్రి దగ్ధమైంది. ఈ ప్రమాదంలో దాదాపు రూ.5 లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితురాలు అధికారులకు తెలిపారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉండవచ్చని అగ్నిమాపక అధికారులు చెప్పారు.

బీసీ బాలికల గురుకులంలో అధికారుల తనిఖీలు



గురుకులంలో అధికారుల సమావేశం

కోట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని విద్యానగర్‌లోని మహాత్మాజ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం అధికారులు తనిఖీలు చేశారు. జిల్లా బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, బీసీ గురుకులాల జిల్లా కన్వీనర్ నారాయణరావు, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు తనిఖీలు నిర్వహించారు. గురుకులం అద్దె భవనంలో నడుస్తూ పెచ్చులూడి పడుతూ ఊరుస్తూ ఉండటంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. దీనిపై తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుల చేయబంతో అధికారుల బృందం గురుకులాన్ని పరిశీలించి విద్యార్థినులకు వారం రోజుల పాటు సెలవు ప్రకటించారు. ఈలోపు గురుకులాన్ని తాత్కలిక మరమ్మతులు చేస్తామని జిల్లా కన్వీనర్ నారాయణరావు తెలిపారు.

ప్రయాణికులకు మెరుగైన వసతులు



రైల్వేస్టేషన్‌ను పరిశీలిస్తున్న డివిజనల్ కమర్షియల్ మేనేజర్ రాంబాబు

గూడూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రైల్వే ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ రాంబాబు అన్నారు. బుధవారం స్థానిక రైల్వేస్టేషన్‌లో స్టేషన్ పరిసరాలను, ప్రయాణికులు వేచివుండే గదులను, ఆహార పదార్థాల విక్రయ దుకాణాలను, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. స్టేషన్ పరిసరాలను, ప్రయాణికులు వేచివుండే గదులను శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో రైల్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ



సమావేశంలో ఎంపీడీవో విజయలక్ష్మి, అధికారులు

ఓజిలి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఓజిలి మండలంలోని పంచాయతీల ప్రణాళికలపై మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. పంచాయతీల్లో 2025-26 సంవత్సరానికి అమలు చేయనున్న అభివృద్ధి ప్రణాళికల గురించి చర్చించారు. ఎంపీపీ గడ్డం అరుణమ్మ అధ్యక్షతన, ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

రబీలో ఎరువుల యాజమాన్యమే కీలకం



పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారిణి దీప

వాకాడు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రబీ సీజన్‌లో ఎరువుల యాజమాన్యమే కీలకమని వ్యవసాయశాఖ అధికారిణి దీప అన్నారు. మండలంలోని జెమిన్‌కొత్తపాళెం, గంగన్నపాళెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ ఎరువుల యాజమాన్యం, తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు, వీఏఏలు పాల్గొన్నారు.

గూడలిలో కార్తీక పూజలు



కోట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గూడలిలో గల కామాక్షీదేవి సమేత సంఘమేశ్వరస్వామి ఆలయంలో బుధవారం రాత్రి కార్తీకమాస పూజలు జరిగాయి. సంఘమేశ్వరుడి మూలవిరాట్‌కు పలు అభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. గూడలి పరిసర గ్రామాల మహిళా భక్తులు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగిం చారు. అనంతరం కామాక్షీదేవి సంఘమేశ్వరుడి ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు.

గూడూరు

సూళ్లూరుపేట/వెంకటగిరి

నేడు నాయుడుపేట మండల మీట్

నాయుడుపేట టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 10.30 గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సురేష్‌బాబు తెలిపారు. అన్ని మండలశాఖ అధికారులు, సర్పంచులు హాజరవ్వాలని కోరారు.

సిమెంటు రోడ్ల నిర్మాణం చేపట్టండి

తడ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలో సిమెంటు రోడ్ల రోడ్ల నిర్మాణ పనులను వెంటనే మొదలుపెట్టాలని పంచాయతీరాజ్ డీఈ సురేష్‌బాబు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయకుమార్‌తో కలసి పంచాయతీరాజ్ అధికారులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఉపాధి పథకం ద్వారా ప్రభుత్వం మండలానికి రెండు కోట్ల రూపాయలను కేటాయించిందని, ఆ నిధులతో 17 సిమెంట్ రోడ్లు, ఒక మురుగుకాలువ నిర్మాణానికి అనుమతి ఇచ్చిందన్నారు. వీటి నిర్మాణాలను వెంటనే మొదలుపెట్టి పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు మురళీరెడ్డి, నాయకులు రాజారెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

నరకప్రాయం... ప్రయాణం





అడుగడుగునా గుంతలతో అధ్వానంగా ఉన్న వేనాడు రోడ్డు - ఆలాపత్రి రోడ్డులో నీటి మడుగు

తడ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): వేనాడు దీవికి ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. చిన్నపాటి వర్షమొచ్చిన రోడ్డు అధ్వానంగా మారుతోంది. రెండు రోజులుగా కురిసిన వర్షానికి అట్టకానితిప్ప నుంచి వేనాడుకు వెళ్లే రోడ్డు గోతుల మయంగా మారింది. 9 కిలో మీటర్లు ఉన్న ఈ మార్గంలో సుమారు గంటలకుపై ప్రయాణం చేయాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డులోని గోతుల్లో వర్షపునీరు నిల్వ చేరి మడుగులను తలపిస్తున్నాయి. వేనాడు నుంచి పల్లికుప్పం వెళ్లే మార్గంలో రోడ్డులో పెద్దపెద్ద గుంతలు ఏర్పడి నీరు నిల్వచేరడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి. వేనాడు పంచాయతీ పరిధిలోని మూల, ఆలాపత్రి సెంటర్, మట్టి గుంట సెంటర్, పల్లిపేటకుప్పం, ముక్కపెళ్ల గ్రామాల నుంచి రోజూ 300 మందికి పైగా ప్రయాణికులు, 120మంది విద్యార్థులు సూళ్లూరుపేటకు వచ్చివెళ్తుంటారు. రోడ్డు అధ్వానంగా ఉండడంతో అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని గమ్యం చేరాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

అభివృద్ధికి రాజకీయాలు అడ్డంకి కారాదు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి

పెళ్లకూరు, నవంబరు 13, (ఆంధ్రజ్యోతి): రాజకీయాలు అభివృద్ధికి అడ్డంకిగా కారాదని, పార్టీలకు అతీతంగా మండలాభివృద్ధికి అందరూ సమష్టిగా కృషి చేద్దామని ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు, కొత్తూరు సర్పంచు సంచి కృష్ణయ్య పేర్కొన్నారు. బుధవారం పెళ్లకూరు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో ప్రమీలారాణి అధ్యక్షతన అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ మండలంలో సిమెంటు రోడ్ల నిర్మాణానికి రూ.1.02 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందులో చెంబేడులో రూ.10 లక్షలు, చావాలిలో రూ.6 లక్షలు, పెళ్లకూరులో రూ.8 లక్షలు, కొత్తూరులో రూ.8 లక్షలు, శిరసనంబేడు లో రూ.8 లక్షలు, కానూరులో రూ.7 లక్షలు, చింతపూడిలో రూ.5 లక్షలు, పాలచ్చూరులో రూ.9 లక్షలు, అర్దమాలలో రూ.5 లక్షలు, చిల్లకూరులో రూ.5 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా వ్యవసాయ ఉత్పత్తులను నిల్వచేసే గోడౌన్ నిర్మాణానికి నెలబల్లిలో రూ.21 లక్షలు, చిల్లకూరు రూ.16.20 లక్షలు మంజూర య్యాయని తెలిపారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ నిబంధనల మేరకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రణాళికా బద్దంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. ఎంపీడీవో ప్రమీలారాణి మాట్లాడుతూ గ్రామసభల నిర్వాహణ, అంచనాల తయారీ, తీర్మానాలు తదితర విషయాలను స్థానిక ప్రజాప్రతినిధులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయమే లాభసాటి



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

గూడూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): తక్కువ పెట్టుబడితో పంటల సాగు వల్ల ప్రకృతి వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని వ్యవసాయశాఖ ఏవో రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని మంగళ పూరు, వెడిచెర్ల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రసాయనిక ఎరువులు, పురుగు మందులను అధికంగా వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటుందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా విత్తనాలు, యూరియా సరఫరా చేస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్తీక్, తిరుమల, నాగూరయ్య, శివ, రైతులు పాల్గొన్నారు.

గూడూరులో మోస్తరు వర్షం



చర్చివీధిలో నిల్వచేరిన వర్షపునీరు

గూడూరు అర్బన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో గురువారం వేకువ నుంచి ఉదయం 8 గంటల వరకు మోస్తరు వర్షం కురిసింది. స్థానిక చర్చివీధి, త్యాగరాజవీధి, ఆసుపత్రి రోడ్డు తదితర ప్రాంతాల్లో రోడ్లపై వర్షపునీరు నిల్వ చేరడంతో పాదాచారులు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

మామిడి మొక్కల పంపిణీ



మామిడి మొక్కలు అందజేస్తున్న ఆర్టీవో అనీల్‌కుమార్, గౌరీశంకర్

దొరవారిసత్రం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): దొరవారిసత్రం మండలంలోని శ్రీధనమల్లి, కుప్పారెడ్డిపాళెం, అక్కరపాక, కృష్ణాపురం, కట్టువాపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ప్రజలకు పెళ్లకూరుకు చెందిన చాగణం లలితమ్మ, భాస్కర్‌రావు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో సూళ్లూరుపేట ఆర్డీవో అనీల్‌కుమార్ చేతుల మీదుగా బుధవారం మామిడి మొక్కలు పంపిణీ చేశారు. ట్రస్టు వ్యవస్థాపకుడు గౌరీశంకర్, సభ్యులు పాల్గొన్నారు.

10 మద్యం బాటిళ్ల స్వాధీనం

పెళ్లకూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పెళ్లకూరు పీహెచ్‌సీ సమీపంలో చిల్లకూరు వడ్డిపాలెం గ్రామానికి చెందిన రవి, శ్రీనివాసులు వద్ద నుంచి 10 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ నాగరాజు బుధవారం తెలిపారు.

రైతు కష్టాన్నే కథలుగా మలిచా

పేరూరు బాలసుబ్రమణ్యం



పేరూరు బాలసుబ్రమణ్యానికి సత్కారం

తిరుపతి (విశ్వవిద్యాలయాలు) నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రైతు కష్టాన్ని కథలుగా మలిచానని రచయిత పేరూరు బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. పద్మావతి డిగ్రీ కాలేజీలో బుధవారం నిర్వహించిన విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతు జీవితం గురించి ఇదివరకే వచ్చిన సాహిత్యాన్ని చదివానని తెలిపారు. రైతు కష్టాలు తనకు తెలుసన్నారు. ఇప్పటికే రైతు జీవితాన్ని సాహితీకరించిన రచయితల స్ఫూర్తితోనే మడకెద్దులు రాశానని అన్నారు. ఈ కథలకు పాఠకుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. విద్యార్థులు కూడా తమకున్న రైతు జీవిత అనుభవాలను కథలుగా రాయాలని కోరారు. కార్యక్రమంలో పద్మావతి డిగ్రీ కాలేజీ తెలుగు విభాగాధిపతి కృష్ణవేణి, అధ్యాపకులు శోభ, కస్తూరి, అన్నమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీ పరీక్షలు

చిల్లకూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తూర్పు కనుపూరు గ్రామంలోని నవనీత పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం వ్యాసరచన పోటీ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్యామ్‌బాబు మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులలోని నైపుణ్యాలను వెలికి తీయడంతో పాటు వారి విద్యాసామర్థ్యాలను పెంపొందించేందుకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. గెలుపొందిన విద్యార్థులకు గురువారం పాఠశాలలో నిర్వహించే బాలల దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు షాజహాన్ బాషా, వినయ్‌బాబు, లక్ష్మయ్య, పీడీ కోదండరామయ్య పరీక్షలను పర్యవేక్షించారు.

పంచాయతీల అభివృద్ధికి కృషి చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో అన్నపూర్ణరావు

వాకాడు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీవో అన్నపూర్ణరావు అన్నారు. మండలంలోని స్త్రీశక్తి భవనంలో బుధవారం ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, పలుశాఖల అధికారులతో పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అన్నపూర్ణరావు మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘ నిధులను నిబంధనల మేరకు పారిశుధ్యం, తాగునీరు అవసరాలకు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ ఉమామహేశ్వరరావు, ఏవో శ్రీనివాసరావు పాలొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

వాకాడు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వాకాడు పల్లెపాళెం దళితవాడకు చెందిన ఆటో డ్రైవర్ ఈదూరు వెంకటయ్య కొంత కాలంగా కిడ్నీవ్యాధితో బాధపడుతూ మృతి చెందాడు. ఆయన భార్య సుజాతకు గివింగ్‌హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ కోశాధికారి జగదీష్ రూ.10వేలు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో గివింగ్‌హ్యాండ్స్ సభ్యులు శివ తదితరులు పాల్గొన్నారు.

11 ఎర్రచందనం దుంగల స్వాధీనం



పట్టుబడ్డ ఎర్రచందనం దుంగలతో అటవీశాఖ అధికారులు

మంగళం, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): తిరుపతి రేంజ్ అటవీశాఖ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించి 11 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని ఓ కారును సీజ్ చేశారు. తిరుపతి రేంజ్ అటవీశాఖ అధికారి సుదర్శన్‌రెడ్డికి అందిన రహస్య సమాచారం మేరకు ఉదయం 6 గంటలకు రేణిగుంట-కడప ప్రధాన రహదారిలోని ఆంజనేయపురం అటవీ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా టీఎస్07 ఏపీ 9118 నెంబరు గల కారు అటువైపు వేగంగా వచ్చింది. అటవీశాఖ అధికారులను గమనించిన స్మగ్లర్లు కారును దూరంగా వదలి పారిపోయారు. కారులో తనిఖీ చేయగా 11 ఎర్రచందనం దుంగలను గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. 344 కేజీల బరువు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎఫ్‌ఎస్‌వో రవీంద్ర, ఎఫ్‌బీవోలు వెంకటేశ్వరరావు, చెంగయ్యనాయుడు, కిషోర్, కుమారి, బేస్‌క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డంతా గుంతలే... ప్రయాణమెలా?



రావిగుంటపాళెం వద్ద గోతులమయంగా రోడ్డు

వాకాడు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రావిగుంటపాళెం రోడ్డు గుంతలమయం కావడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. కంకర రోడ్డుపై మట్టిదిబ్బలు పేరుకుపోవడంతో మంగళ, బుధవారం కురిసిన వర్షానికి దారంతా గోతులుగా మారి బురదమయం కావడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గురుకుల విద్యార్థులకు తాగునీటి సౌకర్యం

సూళ్లూరుపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేటలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలకు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ చొరవతో షార్ సౌజన్యంతో తాగునీటి సౌకర్యం కల్పించారు. సెప్టెంబరు 11న గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆ సమయంలో విద్యార్థులు తాగునీటి సౌకర్యం సరిగా లేదని చెప్పారు. వెంటనే కలెక్టర్ స్పందించిన షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌తో మాట్లాడి గురుకులం పక్కనే ఉన్న షార్ తాగునీటి పథకం నుంచి తాగునీరు అందించే విధంగా చొరవ తీసుకొన్నారు.

నేలపట్టును సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌లు



నేలపట్టులో ట్రైనీ ఐఏఎస్ అధికారుల బృందం

దొరవారిసత్రం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): దొరవారిసత్రం మండల పరిధిలోని విదేశీ విహంగాల విడిది కేంద్రం నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రాన్ని బుధవారం 9 మంది ట్రైనీ ఐఏఎస్ అధికారులు సందర్శించారు. శిక్షణలో ఉన్న ఐఏఎస్‌లు దేశంలోనే ప్రముఖ ప్రదేశాలను సందర్శించడం, వాటిపై అవగాహన పెంపొందించుకునే కార్యక్రమంలో భాగంగా శ్రీహరికోట, పులికాట్, నేలపట్టును సందర్శించారు.

భూములను పరిశీలించిన సబ్‌కలెక్టర్



భూములకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

కోట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వెంకన్నపాళెం పంచాయతీ వీరారెడ్డిసత్రంలో వ్యవసాయ భూములను సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా బుధవారం పరిశీలించారు. కొంతమంది వ్యవసాయ భూములు కొనుగోలు చేసి రైసు మిల్లు ఏర్పాటు చేందుకు వ్యవసాయేతర భూమిగా మార్చాలంటూ దరఖాస్తు చేసుకున్నారు. దీంతో సబ్ కలెక్టర్ రాఘవేంద్రమీనా, తహసీల్దారు జయజయరావు, సర్వేయర్ గోపీరెడ్డి, వీఆర్వో కృష్ణయ్య, రమణయ్య భూములన సందర్శించి రికార్డులను పరిశీలించారు.

బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి పెద్దపీట

కోట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి రూ.31 కోట్లు కేటాయించడం హర్షనీయమని టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తీగల సురేష్‌బాబు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబునాయుడు ఎన్డీఏ కూటమి నాయకులు ఇచ్చిన హామీలను నేరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు.

రైలు కిందపడి యువకుడి మృతి

గూడూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు రైలు కిందపడి యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకొంది. రైల్వే జీఆర్ పోలీసుల కథనం మేరకు.... తెలంగాణ జగిత్యాల ప్రాంతానికి చెందిన శ్రీఖర్ (23) కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు దర్శనానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి రైల్లో గూడూరుకు చేరుకొని అక్కడి మరో రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి పడటంతో మృతి చెందాడు. రైల్వే జీఆర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఆపండి

తిరుపతి(ఆటోనగర్) నవంబరు13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వెంటనే ఆపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించారని, అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ ఆ పని ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం ఇదే పనిచేస్తే ప్రజలపై భారం వేస్తారా అని నిలదీసిన సంఘటనలు మరిచారా అని ప్రశ్నించారు. నివాస గృహాల్లో స్మార్ట్ మీటర్లు అమర్చడానికి తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాందోళనలు చేస్తామని హెచ్చరించారు.

2 నుంచి ఎస్వీయూ పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు) నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో డిసెంబర్ 2వ తేదీ నుంచి పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఫీజు చెల్లించేందుకు ఈనెల 20వ తేదీ చివరి గడువుగా విధించారు. వివరాల కోసం ఆయా కాలేజీలు, విభాగాల కార్యాలయాల్లో సంప్రదించవచ్చునని సీఈ దామ్లానాయక్ తెలిపారు.